# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక 35
2-9-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# అల్లుడికోసం విలువలకు తిలోదకాలు!

(హైదరాబాదు వృత్తాంతం)

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మహోన్నత న్యాయమైన [illegible] జరుపుకున్నారు. అవధులు లేని తన అధికార దుర్వినియోగం, అల్లుడి [illegible] ప్రతిగా మళ్ళీ హైకోర్టు చేత చీవాట్లు తిన్నారు.

విశ్వామిత్రుడి ప్రతిసృష్టంలాగా ఎన్టీఆర్ కల్పించిన కర్షక పరిషత్ చట్ట విరుద్ధమైనదని హైకోర్టు కొట్టివేసింది. 'సకలజ్ఞుడ్ని' తాను అనే సంస్థను అల్లుడికి అప్పచెప్పాలని అప్పట్లో గర్వంగా [illegible] చంద్రబాబు నియామకం చెల్లనేరదని కూడా హైకోర్టు తీర్పుచెప్పింది. ఈ తీర్పు వెలువరించే సమయంలో న్యాయమూర్తులిద్దరూ ప్రభుత్వ ధర్మాన్ని ఎంతో తీవ్రంగా ఆక్షేపించారు. కర్షక పరిషత్ చట్టం రూపకల్పన రాజ్యాంగవిరుద్ధం అని, దీన్ని చట్టంచేయడంలో రాష్ట్ర శాసనసభ తన పరిమితుల్ని మించి ప్రవర్తించిందని, న్యాయమూర్తులు అధికారులు రాజకీయ వత్తిడుల లోనై చంద్రబాబునాయుడును కర్షక పరిషత్ ఛైర్మన్‌గా చేశారని వ్యాఖ్యానించారు.

ఎన్టీ రామారావుకు కోర్టు చీవాట్లు కొత్త కావు. అధికసంఖ్యలో కార్యకర్తలు, ప్రతిపక్షాలు, గ్రామాధికార్లు, [illegible] ఐ. ఏ. ఎస్. అధికార్లపైనా, ప్రొఫెసర్ [illegible] వంటి [illegible]

కేసుల సందర్భంలో హైకోర్టే కాక, భారత అత్యున్నత న్యాయస్థానం కూడా ఆయన పైన వ్యాఖ్యలు చేసింది. ప్రజాస్వామ్యవ్యవస్థలో న్యాయస్థానాలకు ఇవ్వవలసిన గౌరవం [illegible] ఎన్టీఆర్ ఇప్పటికే ఎన్నోసార్లు పదవికి రాజీనామా పెట్టవలసివచ్చేది. [illegible] పంది

సున్నిత మనస్కుడైతే ఆ పదవికి రాజీనామా చేసి యాచనుండే విశ్వసించేవారు. కానీ ఎన్టీఆర్ కోర్టుతీర్పులను, వ్యాఖ్యలను లెక్క చేయరు. పైగా కొన్ని సందర్భాల్లో ఆయన కోర్టుతీర్పులనే ప్రశ్నిస్తూ మాట్లాడారుకూడా!

అందువల్ల ఈ తీర్పు విషయంలోనూ ఆయన కోర్టు వ్యాఖ్యలను లెక్కచేయరని, తప్పులు సరిదిద్దుకోబోరని అనుకోవచ్చు. పిరోటిప్ రూపేణా ఆయన తన అల్లుడికి పదవీ వియోగం కల్గకుండా ఏదో ఒక [illegible] ప్రయత్నిస్తారు. దానికి తగినట్లే, మొన్నటి శాసనసభా సమావేశాల్లో రాష్ట్ర శాసనసభ ఇప్పుడు హైకోర్టు అభ్యంతరం పెట్టిన 1987 కర్షక పరిషత్ చట్టంలో మార్పు చేర్పులుచేసి కొత్తచట్టం ఆమోదించింది. ఆ మార్గంద్వారాకాని, లేకుంటే సుప్రీం కోర్టు అప్పీలుద్వారాకాని ఆయన అల్లుడిని కాపాడేందుకు వీలుంది.

అయితే అసలు సమస్య ఈ కోర్టుతీర్పు వల్ల రాజకీయంగా ఎన్టీఆర్ ఇమేజ్‌కు ఎంత మేర నష్టం కల్గుతుంది అన్నదే! నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఆయన ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. తాను సన్యాసినని, సర్వసంగ పరిత్యాగినని, ప్రధానిపదవిపై తనకు మోజులేదని, తాను నిజాయితీపరుడనని దేశ ప్రజలకు చెప్తున్నారు. ఐక్యతకు పైగా ఆయన పరిపాలన చవిచూస్తున్న ఆంధ్ర



లకు ఆయనెంతనిజాయితీపరుడో, ఎటువంటి సన్యాసియో తెలుసు. కానీ దేశప్రజలకు ఆయన కొత్త. దేశాధిపత్యం వహించడానికి పధ్నాలుగున్నఉన్న ఎన్టీఆర్ బండ ప్రీతి, అధికార దుర్వినియోగాలను ఈకోర్టు తీర్పు బట్టబయలుచేసింది. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ కాండ్లే, ఆయనపై వచ్చిన ఈ తీర్పుకు సహజంగానే దేశవ్యాప్త ప్రచారం లభిస్తుంది. అదే ఇప్పుడు ఎన్టీఆర్ కు నిజంగా ఇబ్బంది పెడుతున్న సమస్య.

ఎన్టీఆర్ అదృష్టవశాత్తు, ప్రతిపక్షాల అనుమతితోసమయంలా కర్లీ దండయాత్రకు పంపిన తెలుగుసైన్యం పెద్ద లకలనే సృష్టించింది. దర్పలితంగా దేశంయావత్తు దృష్టి ఆ సంఘటనపైకి మరలిపోయింది. ఈ గందరగోళంలో రాష్ట్ర [illegible] హైకోర్టు తీర్పువిషయం మరుగున పడిపోయింది.

ఈ సందర్భంలో 1 వేది ఉదయం ... —8 వ పేజీలో

# తమిళ మహిళలపై రాజీవ్ సమ్మోహనాస్త్రం!

> ఇరవయ్యేళ్ళ విరామం తర్వాత అరవ సోదరులలో కాంగ్రెస్‌పట్ల ఆదరణ కల్గిందా?

# పినాకిని తీరం

# జమ్మాఖర్చులు

## పోటీ వుద్యమం

2-9-1988

### మండి ఎప్పేటు వేలం

### 50 ఏళ్ల క్రితం ఈ వారం

### నెల్లూరు ముచ్చట్లు

### ప్రభుత్వం గుసగుసలు

# బంద్‌లవల్ల ఎవరికి మేలు?

### టి. వి. లో అర్థంకాని వార్తలు

### మండలాధీశుని ఇంట్లో ఫ్యాను చోరీ

### జనవాణి

# మళ్ళీ డుంగ్రో వైరస్ ప్రత్యక్షమవుతూంది-జాగ్రత్త

[illegible]

**ముచ్చాల రవీంద్రకుమార్ రెడ్డి**
ఎం. ఎస్‌సి. (అగ్రికల్చర్)

[illegible] ...ఎకరాల 199.69 (ఎమ్మెల్సీ). 14.44 ... [illegible]

1984 లో డుంగ్రో వైరస్ ... [illegible]

—8వ పేజీలో

## కవితాప్రియులకు సరికొత్త ప్రయోగం

[illegible]

> గ్రంథ సమీక్ష
> **అక్షర సూర్యుడు**
> రచయిత
> ఒబ్బిని సన్యాసిరావు
> 6-82, భవాని నగర్
> దిల్‌షుక్‌నగర్
> హైదరాబాదు-500 660
> వెల: పదిరూపాయలు
> —సమీక్షకుడు—
> సురభి నరసింహం

కర్త ఒబ్బిని సన్యాసిరావు. [illegible]

ఇందులో "మేం చదువుకోక పోయేది ... [illegible] ... అంటూవుండే

మా అమ్మకూ, మా అయ్యకూ. ... [illegible] ... అంటారు కవి.

ఇందలి కొన్ని శీర్షికలు కవియొక్క లోకజ్ఞానమ వెల్లడిస్తున్నాయి.

"మాటనుమోసే, మైత్రీతంత్రి అక్షరం. ... [illegible] ... అక్షర శిల్పి.

అక్షరశిల్పి ఓ అక్షరసూర్యుడు
అక్షర అక్షంలు [illegible]
అక్షరసూర్యుడై, [illegible]
[illegible] సమన్వయమైన,
కాంతిప్రాన్ని [illegible]
కాంతిని ప్రసరింపజేసాడు,
అతనికివే నా సూర్యనమస్కారములు"
అని తొలిశీర్షికలో 'అక్షరసూర్యుని'గూర్చి వ్రాశాడు.

'పగలుతో', పగలుతో', [illegible]
[illegible]
అక్షరాలను [illegible]
అక్షరశిల్పికే [illegible],
[illegible]
[illegible] గుండెల్లో
[illegible]' అని
తన విశ్లేషణాన్ని తెలిపినాడు.

"టాంక్‌బండ్ అంటే
నీ పక్లై చెదువుగట్టినారు.
నా పక్లై చెదువుగట్టినారు.
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

—8వ పేజీలో



## రొట్టెల పండగ జనం రోజంతా నెల్లూరు రోడ్లపై నరకాన్ని చవిచూపింది!

[illegible]

> ### పోలీసు భయంతో తీరప్రాంతంలో రొయ్యల మాయం?
>
> [illegible]
>
> —10వ పేజీలో

### సింహపురి

[illegible]

... హిందూ, ముస్లిం, క్రైస్తవమత ... [illegible]

# అధికార్లకు 'మైపాడురోడ్డు ప్రయాణం శిక్ష' విధించాలి!

నెల్లూరు ఆర్ అండ్ బి అధికారులను రోజుకు పదిసార్లు మైపాడు రోడ్డులో ప్రయాణం చేయాలనే శిక్ష విధిస్తే బాగుంటుందనిపిస్తోంది! ఆఫీసులో కుర్చీలో కదలకుండా ఫ్యాన్ల క్రింద కూర్చుని, నెల నెలా జీతాలుమాత్రం ఠంఛనుగా అందుకుంటూ, ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోని ఈ ప్రబుద్ధులు, తమ నిర్లక్ష్యం ఫలితంగా వేలాది గ్రామీణులు ఎంత నరక యాతన అనుభవిస్తున్నారో స్వయంగా తెలుసుకోవడానికైనా వారికీశిక్ష విధించడం అవసరమనిపిస్తోంది.

నవాబుపేట మలుపు (మైపాడుగేటు) నుంచి నారాయణరెడ్డిపేట వరకు వున్న రోడ్డులో ఒక్కసారి ప్రయాణం చేయడమంటే యమధర్మరాజు కోటలోకి ప్రవేశించి తిరిగిరావడంగా వుంది. అది రోడ్డా? అధికారుల కాగితాలకట్టల్లో దానికి రోడ్డు అనే పేరుందేమోకాని, దానిపై నిత్యం ప్రయాణించేవారికి మాత్రం నరకలోకపు కంటకావృత బాట క్రిందేలెక్క. మొన్న కురిసిన నాలుగు వానలకే రోడ్డుకు వేసిన కంకర మొత్తం కొట్టుకునిపోయింది. ప్రక్కనేపారే జాఫర్‌సాహెబ్ కాల్వకు రోడ్డుకు తేడాలేదు. ఈ పదికిలోమీటర్ల దూరం మోకాటిలోతునీళ్ళునిల్చివున్నాయి. వాటిమధ్యలో రెండుమూడడుగుల లోతు గుంటలుపడి వున్నాయి.

28 తేది సాయంత్రం ఒక ట్రాక్టరు నీళ్ళలో వరుసుకుంటూవస్తూ, హఠాత్తుగా ఒక గుంటలోపడి ట్రాక్టరువేరు, ట్రైలర్ వేరుగా విడిపోయాయి. ట్రైలర్‌లోకూర్చుని వుండిన కూలీలు ఇద్దరు ఎగిరి క్రింద పడ్డారు. నిద్రలేచినవేళ బాగుండబట్టి వారు బ్రతికి బయటపడ్డారుకాని, లేకుంటే అక్కడే హరీమనాల్సింది!

ఈ సీజన్లో, బురదలో, ఎక్కడ గుంటో, ఎక్కడ మిట్టో తెలియక వాహనాలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. స్కూటర్లపై పోయేవారు ప్రాణాలు పిడికిట్లో పెట్టుకునిపోవలసివస్తోంది. లారీలు, బస్సులు చిలకరించే నీళ్ళు, బురద వళ్ళంతా పడి బట్టలు నీళ్ళ పర్యంతమౌతున్న పాదచారులు, ద్విచక్రశకట వాహనారూఢుల సంగతి చెప్పనే అవసరంలేదు.

మైపాడు రోడ్డులో సర్కార్ పేపర్ మిల్స్, కపర్థిఫుడ్స్, అట్టల ఫ్యాక్టరీలు, పదులసంఖ్యలో రైసుమిల్లులువంటి ఫ్యాక్టరీలెన్నో వున్నాయి. దాదాపు వంద గ్రామాల రాకపోకలు ఈ రోడ్డు పైనుండే జరుగుతాయి. నిత్యం వందలాది లారీలు, బస్సులు రామాదాదిగా తిరుగుతుంటాయి. ఇంత ప్రధానమైన రోడ్డును ఇంత దారుణంగా నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాని విషయం. కలెక్టర్‌గారైనా జోక్యం చేసుకొని ఆ రోడ్డును బాగు చేయించడం అవసరం.

## జిల్లావార్తలు

### మైపాడు దొంగతనం

మైపాడు శ్రీ పూనూరు పద్మనాభరెడ్డి ఇంట్లో ఆగస్టు 18 తేది రాత్రి దొంగతనం జరిగింది. 27 సవర్ల బంగారునగలు 9 వేల రూపాయల డబ్బు దొంగలెత్తుకొని పోయారట. పోలీసు కుక్కలు గూడా రప్పించబడ్డాయి. అయినా దొంగలు దొరకలేదు; మన పోలీసులకు వారు దొరుకుతారన్న నమ్మకమూలేదు.

### నర్రవాడ వెంగమాంబ

దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసిన శ్రీ వెంగమాంబ దేవత ఆలయ కళ్యాణమండపానికి ఇటీవల యస్. పి. శ్రీ పూర్ణచంద్రరావు దంపతులు శంకుస్థాపన చేశారు.

కష్టంతో, కొట్లాటలతో అట్టుడకిపో

—కొరవ 10వ పేజీలో

# గొంతువాపు: వందలాది పశువులు ఆహుతి

బోగోలు మండల గ్రామాలలో పశువులు గొంతువాపు వ్యాధినోకి చచ్చిపోతున్నాయట; గగ్గోలుగావుంది. ఒక్క ముంగమూరులోనే 60 దాకా పశువులు ఇటీవల చచ్చిపోయాయట. వెంటనే మందులు అందజేసి, అరికట్టకపోవడంవల్ల మరింత తీవ్రమై కోళ్ళదిన్నె, వెంకటేశ్వరపాళెం, ముంగమూరు, గుడవారెడ్డిపాళెం, ఖాస్కరవారి ఖండ్రిగ, సుందరగిరివారి ఖండ్రిగ ప్రాంతాలకుకూడా వ్యాపించిందట. పశువైద్యులు అక్కడక్కడా సూదులు వేస్తున్నప్పటికీ చికిత్సకంటే వ్యాధే తొందరగా ప్రాకిపోతున్నదని, పశువైద్య సిబ్బందిని పెంచి, యుద్ధప్రాతిపదికమీద చర్యలు తీసుకోకపోతే పశువుల చావులెక్కువై తాము తీవ్రంగా నష్టపోతున్నామని పెంపకందార్లు వాపోతున్నారు.

## కావలి వార్తలు

### బిట్రగుంట ఈనాడు బెదరింపు

ఇటీవల బోగోలు గ్రామంలో జరిగిన ఒక మేకల దొంగతనంవార్త 'ఈనాడు'లో ప్రచురించినందుకు గుర్రంకొండ రాజా, అతని అనుచరులు ఈనాడు విలేఖరి శ్రీ షేక్ మహమ్మద్ హనఫ్ ఇంటిపైకివెళ్ళి బెదిరించారట. దీనిని ఖండిస్తూ, నిందితులపై చర్యతీసుకోవాలని, పోలీసు అధికారులను కోరుతున్నది కావలి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్.

### కావలి కౌన్సిల్లో మళ్ళీ రభస

మున్సిపల్ కౌన్సిళ్ళు మున్సిపాల్టి కుప్పతొట్లకంటే ఘోరంగా తయారైపోతున్నాయి. మొన్న 20 తేది కౌన్సిలు ప్రత్యేక సమావేశంలో ఇంజనీరింగ్ సూపర్వైజరు పఠాన్ సందానిపై చర్య తీసుకోడానికి ఒక తీర్మానం చెయ్యాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు కోరడం, దీన్ని తెలుగుదేశం కౌన్సిలర్లు తిరస్కరించడంతో పెద్దరభస జరిగి; కౌన్సిల్ హాలు చాపలమార్కెట్టుగా మారింది. అసలు చట్టప్రకారం ప్రత్యేక సమావేశం జరగడానికి వీలే లేదన్నారు ఛేర్మను. అయితే సమావేశాన్ని ఎందుకు ఏర్పాటుచేశారని కాంగ్రెసీయులు నిలదీయడంతో తెల్లమొగంవేశారు, సూపర్వైజరుమీద చర్య తీసుకునితీరాలని కాంగ్రెస్ వాదు పట్టుబట్టడంతో కొందరు దేశం కౌన్సిలర్లు సభ్యతమరచి సంస్కృత ప్రయోగానికి దిగారు. కొత్తగా వచ్చిన కమీషనరు ఓసదయాళుగారు ఈ తతంగం అంతా మూగ బొమ్మ వలె విస్తుబోయి చూస్తుండినారు.

కావలి చేసుకున్న దౌర్భాగ్యమేమోగానీ మురికిగాదాలు నానాటికీ పెరిగి అభివృద్ధి కార్యక్రమాలు మాత్రం కుంటుపడుతున్నాయి. డాక్టరుగారు కౌన్సిలును చికిత్స చేయలేకున్నారు.

### బిట్రగుంటలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

బిట్రగుంట కళాభారతి సాంస్కృతిక సంఘం ఇటీవల రైల్వే హాస్పిటల్లో ఉచిత

—కొరవ 10వ పేజీలో



10 తేది కపర్ది ఫుడ్స్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ చిహ్నంగా జ్యోతి వెలిగిస్తున్న టి. టి. డి. ఛేర్మన్ పి. సీతారామయ్య, ప్రక్కన క్యాండిల్ అందిస్తున్న ఫుల్‌సూటు యువకుడు ఫ్యాక్టరీ అధిపతి వై. మీరారెడ్డి.

# పెండ్లిండ్లు

### పెండ్లిపిలుపులు పలురకాలు!

పెండ్లిళ్ల ఆడంబరంలో పోటాపోటీలు పెరిగినట్లే, పెండ్లి పిలుపులలోకూడా పలు రకాల పద్ధతులు ప్రవేశించాయి. సొంత పిలుపులు ప్రస్తుతం నెల్లూరులో సర్వసామాన్యమైపోయాయి; మధ్యతరగతివాళ్ళు కూడా టాక్సీలు తీసుకొని బంధువులు స్నేహితుల గడపతొక్కడం చేయడం పెండ్లిపనుల్లోకెల్లా శ్రమతో కూడిన పెద్దపనైపోయింది. ఆడ, మగ అర్ధరాత్రి సమయంలో కూడా పిలుపు నడుస్తున్నారు. ఇక కార్డులు వారివారి అంతస్తులకు అభిరుచులకు అనుగుణంగా ఒక్కొక్కటి పదిపదిహేను రూపాయలనుండి పదిపైసల ఖరీదుచేసేవిగా వుంటున్నాయి. బంగారు జలతారు అలంకృతమైన మఖ్మల్ కార్డుతో మొగలాయి చక్రవర్తుల [illegible] జిగేల్‌జిగేల్‌మంటూ షోకేసులో పెట్టుకోదగినవి కొన్ని అయితే; ఏడుకొండలవాని దివ్యవిగ్రహంతో ఫ్రేం బిగించి గోడకు తగిలించుకొని నిత్యం దణ్ణం పెట్టుకోడానికి వుపయోగపడేవి మరికొన్ని. తెల్లని కార్డుమీద స్వర్ణాక్షరాలతో కొన్ని అయితే, పంచరంగుల స్క్రీన్‌ప్రింటింగు ఆకర్షణతో మరికొన్ని. ఇది పెండ్లి పిలుపులు, కార్డుల కథ.

ఇక పెండ్లికి పెండ్లికార్డు పంపడానికి నెలరోజులముందే లేఖలద్వారా వివాహ వృత్తాంతం తెలియజేస్తూ, ఆ తేదీని డైరీలో గుర్తుపెట్టుకోమనికోరుతూ వ్రాయడంమరొక కొత్త సాంప్రదాయం. మన జిల్లాకు సంబంధించి మాకు తెలిసి ముందు ఈ పద్ధతి ప్రవేశపెట్టినవారు శ్రీ గునుపాటి శ్రీనివాసులురెడ్డి. ఆయన పెళ్ళికి ముందు ముఖ్యులనుకునేవారికి ఇంగ్లీషులో జాబులు వ్రాసేవారు. ఆ తర్వాత సహజకవి - చిత్ర నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి తన లెటర్‌హెడ్‌లో స్వదస్తూరీలో తెలుగులో పెళ్ళికి ముందు హుషార్ చేసే వారు. ఆ మానాను ఇటీవల మన జి. ప్ర. ప. ఛేర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి అనుకరించారు. నవనాగరికమైన ఈ పద్ధతిని ఇంకెందరు అనుసరిస్తున్నారో తెలియదు. ''కళ్యాణదంపతులవుతున్నారు'' అనే వక్కాణం ఒకటికూడా ఇటీవల పెండ్లి పత్రికలలో సాక్షాత్కరిస్తున్నది. అష్టలక్ష్ములవలె, అష్టైశ్వర్యాలవలె దాంపత్యాలలో అనేక రకాలున్నాయా? పండితులెవరైనా చెప్పాలి!

ఈ పిలుపులు, పెండ్లి పత్రికల చర్చకు

—కొరవ 7వ పేజీలో

అతి నిరాడంబరంగావున్న మంత్రి వసంత నాగేశ్వరరావు కుమార్తె పెండ్లిపిలుపు పత్రిక.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## కో ఆపరేటివ్ బ్యాంకు-రోజూ ఒక కలహమే!

నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో రోజూ ఒక కలహమే. కోర్టు తీర్పు వచ్చిన అవిశ్వాస గండంనుంచి గట్టెక్కినా, శ్రీ చంద్రమోహనరెడ్డికి ఆక్రపూట ప్రశాంతంగా గడవడంలేదు. శ్రీ వివేకానందరెడ్డి ప్రతిరోజూ ఒక పేచీని సృష్టిస్తున్నారు. 31 తేది జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో పెద్దగందర: అరుపులు, కేకలతో మొదలై డిసెంబర్ వల్లం ద్వారా కలెక్టర్ జోక్యం కోరేవరకు పోయింది.

ఆకాశ ప్రక్క నెలరోజుల విహార యాత్ర, సూర్యవస్త్రాలు సముద్రంలో కూడా సంతృప్తిచెందని డైరెక్టర్లను మచ్చిక చేసుకోవడానికి అప్పులు ఉదారంగా ఇస్తున్నారట. ఆ 'ఎర'కు లగులుకోకుండా చూసి, డైరెక్టర్లను తమ వైపుకు త్రిప్పుకోవడానికి వివేకానందరెడ్డి, వై ఎస్ ఆర్ శిబిరాల ప్రయత్నిస్తున్నారు. వాక్కు పిచ్చిగాని చక్కం పొంగలి బాలికే వైష్ణవాలయం వదలి, మాదిదమిగిలే శివాలయాలకు ఎవరు వస్తారు చెప్పండి?

ఈ కుమ్ములాటలో బ్యాంకు పరిపాలన, రైతు సమస్యలు గాలికి కొట్టుకుని పోతున్నాయి.

## కోర్టు పని స్తంభన

నెల్లూరు రెండవ అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో రెండు నెలరోజులనుండి పనిజరగకుండా స్తంభించిపోయి వున్నట్లు తెలుస్తున్నది. మేజిస్ట్రేటు శ్రీ డి. సుదర్శనంనాయుడు ఒకటవ గ్రేడు ఎ.పి.పి. శ్రీ రామమోహనరావు మధ్యవచ్చిన అభిప్రాయభేదాలు ఈ పరిస్థితికి కారణం.

నిబంధనల ప్రకారం కోర్టులో మేజిస్ట్రేటుగారే ప్రమాణాన్ని స్వయంగా చేయించాలని, అట్లాజరిగేవరకు తాను ఆ కోర్టులోవాదించనని శ్రీ రామమోహనరావు పట్టుదల. నిబంధనలు న్యాయమూర్తే స్వయంగా ప్రమాణం చేయించాలని స్పష్టంగా నిర్దేశిస్తున్నా, గుమాస్తో,బెంచి ప్రమాణం చేయించే సాంప్రదాయం అనాదిగా జరుగుతున్నది. న్యాయమూర్తి స్వయంగా ప్రమాణం చేయిస్తే దాని పవిత్రత ప్రభావము వేరే అనేది రామమోహనరావుగారి అభిప్రాయమైనా, ఈ విషయంలో ఎక్కడా ఏ కోర్టులోకూడా నిబంధన అమలు జరగడం లేదనేది రామమోహనరావుగారికి కూడా తెలియకుండా వుండదు.

పైకి కనపడుతున్న కారణం ఇదే అయినా, రామమోహనరావుగారి పట్టుదలకు అసలు కారణం వేరే వున్నదంటారు. ఆ కారణం న్యాయబద్ధమైనది, సముచితమైనదని న్యాయవాద వర్గాలలో వినిపిస్తున్నది. పెళ్ళకూరు హత్యానేరానికి సంబంధించిన ముద్దాయిలు పదిమందిని తీసుకొనివచ్చి శ్రీ వి. వీరాస్వామినాయుడు ఈ రెండవ అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో సరెండరు చేయించారని; సూళ్లూరుపేట కోర్టులో సరెండరు కావలసినవారిని, అక్కడకాకుండా, మధ్యలోవున్న కోట-గూడూరు కోర్టులు, నెల్లూరులో ఇంకా అనేక కోర్టులుండగా ఇక్కడికేఎందుకు వారిని సరెండరు చేయవలసివచ్చిందని ప్రశ్నిస్తూ, అది చట్ట విరుద్ధమని, వారిని సరెండర్ చేసుకోవడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని ఎ పి పి శ్రీ రామమోహనరావు కోర్టులో వాదించారట. కాని మేజిస్ట్రేటుగారు వారిని రిమాండుకు పంపారు. ఇది జరిగింది జూలైలో. ఈ సంఘటన జరిగినప్పటినుండి మేజిస్ట్రేటు శ్రీ సుదర్శననాయుడు, రామమోహనరావుగార్ల మధ్య విభేదాలు పొడసూపాయి; అప్పటినుండి ప్రమాణం విషయంలో పట్టుపట్టి రామమోహనరావు ఆ కోర్టుకు పోవడంలేదని తెలుస్తున్నది.

అందువల్ల ఆ కోర్టులో పని స్తంభించి పోవడానికి అసలు కారణం చట్టవిరుద్ధంగా జరిగిన పెళ్ళకూరు హత్యానేరం ముద్దాయిల సరెండర్ వ్యవహారమేకాని, ప్రమాణం నిబంధన కాదని మా వూహ.

పెళ్ళకూరు ముద్దాయిలను నెల్లూరులోని శ్రీ సుదర్శనం నాయుడుగారి కోర్టు సరెండర్ చేసుకోవడం చట్టవిరుద్ధమేనని అనుభవజ్ఞులైన న్యాయ శాస్త్రజ్ఞులు చెప్తున్నారు. వీరు తమ అభిప్రాయానికి బలంగా ఇటీవల ఒక సంఘటనను వుదహరిస్తున్నారు ఒక కేసులో ముద్దాయి అయిన కనిగిరి జిల్లా మునిసిఫ్ శ్రీ రవి కడపలోకాకుండా, కందుకూరు కోర్టులో సరెండర్ కాగా, దాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా హైకోర్టు అభిప్రాయం వెలిబుచ్చిందది. అటువంటప్పుడు ఇది మాత్రం చట్టవిరుద్ధమేగదా అనేది వీరి అభిప్రాయం. రవి విషయంలో కడప పోలీస్ రివిజన్ పిటిషన్ పెట్టింది కాబట్టి హైకోర్టు దానిపై తీర్పు ఇవ్వగలిగింది. నెల్లూరు విషయంలో అదే జరగవలసివుండగా, రివిజన్ పిటిషన్ వేసేనాధుడులేక సాగిపోయిందంటున్నారు. రామమోహనరావు మాత్రం పెళ్ళకూరు ముద్దాయిల సరెండర్ విషయంలో జరిగిన చట్టవిరుద్ధ చర్యను గూర్చి తెలుపవలసిన పైవారందరికి తెలిపినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్య జిల్లాలోని న్యాయవాద రంగంలో పెద్ద చర్చనీయాంశంగానే వున్నట్లుంది. సూళ్ళూరుపేటలో సరెండర్ కావలసిన ముద్దాయిలను ఇక్కడ ఎందుకు సరెండర్ చేయవలసివచ్చింది? ఇది తన పరిధిలోకిరాదని ఎ పి పి వ్యతిరేకించినా మేజిస్ట్రేటుగారు అతనివాదనలోని సమంజసత్వాన్ని గూర్చి ఆలోచించకుండా ఎందుకు సరెండర్ చేసుకున్నారు? జూరిస్‌డిక్షన్ లేనికోట సరెండర్ అయిన విషయంలో హైకోర్టు తీర్పు ఒకటుండగా దానిని పరిగణనలోకి తీసుకొని, పోలీస్ రివిజన్ పిటిషన్ ఎందుకుదాఖలుచేయలేదు? ఇవన్నీ సమాధానాలు రావలసిన సందేహాలు.

రామమోహనరావు గారుకూడా అనుభవంలేని కొత్తవాడుకాదు; సీనియారిటీలో

-కొరవ 7వ పేజీలో



17 తేది నెల్లూరులో జరిగిన వర్ధంతి సభలో స్వర్గీయ టి. కె. రెడ్డి అవార్డును పుష్పమాలాంకృతంగా గునుపాటి రామచంద్రారెడ్డిగారి నుండి అందుకొంటున్న నెల్లూరు 'హిందు' విలేఖరి చుండి విశ్వనాథం.

## జిల్లాలో విజయ విహారం చేస్తున్న 'ఇందిరమ్మ రథం'

రాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు తన 'ఇందిరమ్మ రథం' లో జిల్లా అంతా విజయవిహారం చేస్తున్నారు. 29 తేది ఉదయం తడలో ఆ రథానికి ఆనం సంజీవరెడ్డి: జె కె రెడ్డి, పెనల పెంచలయ్యాదులు స్వాగతం చెప్పారు. అక్కడనుంచి అశ్వమేధ యాగంలో వదలిపెట్టిన యవనాశ్వంలాగా జిల్లాలోని గ్రామగ్రామం తిరుగుతుంది. రథానికి ముందుగా కోన ప్రభాకరరావు గారి రాజకీయపాఠశాలలో శిక్షణపొందిన జానపద గాయకబృందం గ్రామీణులను తమ పాటలు, గేయాలతో ఆకర్షిస్తున్నది. తర్వాత హనుమంతరావు తెలంగాణా యాసతో ఎన్టీఆర్‌ను తిట్టినతిట్టు తిట్టకుండా దుమ్ము దులిపిపారేస్తున్నారు. ఎన్టీ ఆర్ పాలనలో అవినీతి, అల్లుళ్ళప్రీతి అసమర్థతలను కడిగిపారేస్తున్నారు. ఆయన ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని కష్టాన్ని కళ్ళకుకట్టినట్లు వర్ణిస్తున్నారు.

ఇందిరమ్మ రథాన్ని ఏ గ్రామానికి ఆ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు స్వాగతిస్తున్నారు. కొన్నిచోట్ల హనుమంతరావుతోపాటు వారూ మాట్లాడుతున్నారు. ఎన్టీఆర్ చైతన్య రథం మాదిరి సినిమా తళుకు, బెళుకులు లేకపోయినప్పటికీ, ఇందిరమ్మ రథం గ్రామీణులను విశేషంగా ఆకర్షిస్తూంది. వందల సంఖ్యలో మహిళలు కూడా రథయాత్రలో పాల్గొని, చెప్పే ప్రతిమాటా శ్రద్ధగా వింటున్నారు. వై. ఎస్. ఆర్. గారి చెన్నూరులో, ఎ. సి. కోటలోకూడా రథానికి స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ఒక్కొక్కరోజు రాత్రి 12 గంటల వరకుకూడా హనుమంతరావు ఉపన్యాసాలకు విరుదల దొరకడంలేదు. ప్రజలలో మంచి ప్రతిస్పందన లభిస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు రాత్రీ, పగలు, ఎండా వాన లెక్కచేయడంలేదు.

కోటలో సంజీవరెడ్డిగారు నల్లపరెడ్డి కుటుంబంపై చెణుకులు విసిరారు. మమ్మల్ని మూడుజెండాల కుటుంబం అంటున్నారు; అయితే పాపం ఇప్పుడు నల్లపరెడ్డి కుటుంబంలో ఒకరికి అసలు ఏ జెండా లేకుండాపోయింది'' అని ఆయన ఛలోక్తి విసిరితే కోట ప్రజలు మిన్నుముట్టేట్లు చప్పట్లుకొట్టారు.

ఇందిరమ్మ రథం ఈరోజు కోవూరు, ఆత్మకూరు ప్రాంతాలలో పర్యటిస్తుంది. రేపు (3 తేది) కావలి మీదుగా ప్రకాశం జిల్లాకు తరలిపోతుంది. ★

## పోయినవి

ఇందుమూలముగా యావన్మందికితెలియ చేయడమేమనగా నేను 12-9-79 తేది ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఖాస్తం మును సయ్యద్ బీబీజాన్ W/O. ఖాసిం సాహెబ్ రంగనాయకులపేట నెల్లూరు వారి నుండి రిజిష్టర్ డాక్యుమెంటు 269/79 ద్వారా కొనుగోలుచేసి పత్రములు పొంది వున్నాను. సదరు పత్రములు మరికొన్ని కాగితములు గ్రీన్ జిప్ బ్యాగ్‌లో పెట్టు కొని నా సైకిల్‌పై వెనుకవైపు సీటులో పెట్టుకొని ఆఫీసుకు పోవుచుండగా తేది 27-7-88 ఉదయం 10 గంటలకు ఎన్.జి.ఓ. కాలనీ-వత్తే ఖాన్ పేటలోని రెవెన్యూ ఆఫీసు మధ్యలో జి.ఎన్.టి. రోడ్డుపై జారిపోయి వుండవచ్చును. సదరు గ్రీన్‌బ్యాగ్ అందులోని పత్రములు తెచ్చి ఇచ్చినవారికి తగు బహుమతి ఇస్తాను.

షెడ్యూలు: నెల్లూరు రిజి॥ జిల్లా నెల్లూరు సబ్ రిజిష్ట్రారులో చేరిన నెల్లూరు మునిసిపాలిటీలోని స. నెం. 442 ప్లాటునెం. 242 ఖాస్తులకు హద్దులు:
తూ) ప్లాటు నం. 243, ద) ప్లాటు నం. 260, ప) ప్లాటు నం. 241, ఉ) టి.ఆఫీస్ రోడ్డు ఈ హద్దులమధ్య 38¼ అం॥ ఖాస్తం

దండె సుబ్రమణ్యం యస్.జి.సి
ఎక్సైజ్‌సిటీ రెవిన్యూ ఆఫీసు
సర్వోదయ కాలేజి ఎదురుగా
నెల్లూరు-3

## అల్లుడికోసం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్టీ రామారావు న్యాయనిపుణులు, తన్న రాజకీయులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి, కోర్టుతీర్పు ఏదైనా, చంద్రబాబు పదవికి భంగం కల్గకుండా చూసేమార్గాలు వెతికారు. విధానపరమైన శాసనపరిషత్‌ను చంద్రబాబుకు తప్ప ఇంకొకరికి అప్పచెప్పే ప్రశ్నలేదని ఆయన కరాఖండిగా తేల్చిచెప్పారట. అల్లుడిపదవి నిలబెట్టడంకోసం ఎన్టీ రామారావు ప్రజాస్వామ్య విలువలన్నింటికి తిలోదకాలివ్వడానికి సిద్ధపడుతున్నారు.

ఆయన మొండిపై అదికి అనుగుణంగానే శాసన పరిషత్ పి. ఆర్. ఒ. 1 తేది సాయంత్రం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నియామకం సమయంలో వ్యవసాయశాఖ డైరెక్టరు చేసిన తప్పిదంవల్ల కోర్టు ఈ తీర్పు ఇచ్చిందని, ఇది కేవలం సాంకేతికపరమైన అంశమని ఆప్రకటనలో వివరణ ఇచ్చారు. అంటే చంద్రబాబు కొనసాగేపుడే ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టంగాతేల్చి చెప్పారన్నమాట.

హైకోర్టు తీర్పు వెలువడగానే, దాని ఆధారంగా ఎన్టీఆర్‌పై రాజకీయ వత్తిడి తేవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నించారు. ఈలోగా ఢిల్లీ రభస జరగడంతో ఆ ప్రయత్నాలు చప్పబడ్డారి పోయాయి. వారికి తిరిగి ఆ అవకాశం కల్గకుండా చూసేందుకే తెలుగుదేశంనాయకులు ఢిల్లీ సంఘటనను సజీవంగా వుంచడానికి 3 తేది బంద్ ప్రకటించారు. సి. పి. ఎం, బి.జె.పి.వంటి ప్రతిపక్షాలుమాత్రం తెలుగుదేశాన్ని ఇప్పటురదప్పడితే జాతీయ రాజకీయాలలో ప్రతిపక్షాల ఐక్యతకు భంగం కల్గగలదని భయపడి, హైకోర్టు తీర్పు విషయంలో తమకు తెలియనట్లే ప్రవర్తిస్తున్నాయి, వారు ఎటువంటి వ్యాఖ్యలూ చేయలేదు. ఎన్టీఆర్ భాషలో "ఎంగిలి కూడు" అయిన శాసనసభ టిక్కెట్లకు ఎదురుచూసే వీరు ఆయన తప్పులను విమర్శించేటంత నైతిక విలువలు పాటిస్తారను కోవడం పొరపాటౌతుంది. అదే రాజీవ్ గాంధీకి సంబంధించి ఒకచిన్న కోర్టువ్యాఖ్య వెలువడివుంటే వీరెంత ఆగంచేసివుండేవారో కదా!

ఒక్క సి. పి. ఐ. మాత్రం హైకోర్టు తీర్పు ఆధారంగా ఎన్టీఆర్‌పై కఠిన పదజాలంతో పత్రికాప్రకటన విడుదలచేసింది.

ఎంత కప్పిపెట్టినప్పటికీ చంద్రబాబు కోసం ఎంతకైనా దిగజారడానికి సిద్ధపడుతున్న ఎన్టీఆర్ వైఖరి ప్రజలదృష్టి దాటిపోలేదు. ఇప్పుడు శాసనసభ సీట్ల ఆశచూపి ప్రతిపక్షాలనోళ్ళు మూయించినా రేపు ఎన్నికలలో దీని ప్రభావం వుండి తీరుతుందని; నేషనల్ ఫ్రంట్‌లో కూడా ఎన్టీఆర్ స్థాయిని, స్థానాన్ని ఈ కోర్టు తీర్పు కదిలించివేస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ★

## పెండ్లిండ్లు

(5 వ పేజి తరువాయి)

దారితీసింది వ్యవసాయశాఖామాత్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు పెళ్ళిపత్రిక. ఎంత నిరాడంబరంగా, ఎంత సహజంగా, ఎంత సౌహార్దంగా వున్నదనుకున్నారు ఆపత్రిక? పక్కనున్న బొమ్మ ఆపత్రిక ప్రతిరూపం. సరిసు కాగితంమీద రాజముద్ర కలిగిన తనఅధికారహోదాగల లెటర్‌హెడ్ మీద అచ్చయిన స్వదస్తూరీ పెండ్లిపిలుపు అది. ఆ పత్రికను నిశితంగా పరిశీలించి చూస్తే తప్ప అచ్చు అనేదికూడా తెలిసికో లేము; పేరుపేరున స్వంతంగా వ్రాసిన వాటు అనుకోవలసిందే. ఒక్కోపత్రిక ఖరీదు పదిపైసలకు మించదేమోనని పిస్తుంది. పులినిచూచి నక్క వాత పెట్టుకున్నట్లుగావుంతే ఈ పోటీ అనుకరణం కాలంలో నాగేశ్వరరావుగారి పెండ్లిపత్రిక ఆదర్శప్రాయంగా, అనుసరణీయంగా వున్నదని మా అభిప్రాయం. బొమ్మలోని అక్షరాలు చదవడానికి సరిగా కనపడుతున్నాయో లేదోనని ఆ 'పెండ్లిపిలుపు' పాఠాన్ని దిగువ ఇస్తున్నాము.

"శ్రీమతి/శ్రీ ..............గార్కి-
"17-8-88 వ తేది బుధవారం ఉదయం గం॥ 11-58 నిం॥ హైద్రాబాద్ సారథి స్టూడియోస్ఆవరణలో మాకనిష్ఠ పుత్రిక చి॥ ల॥ సౌ॥ రాధాదేవిని సికింద్రాబాద్ వాస్తవ్యులు శ్రీ సూదిన గుంట వేంకటేశ్వర వీర ప్రసాద్ గారి ద్వితీయ కుమారుడు చిరంజీవి అరుణ ప్రసాద్‌కు యిచ్చి వివాహము జరుపుటకు నిశ్చయించబడినదిగాన తామువిచ్చేసి వధూవరులను ఆశీర్వదించవలసినదిగా కోరుచున్నాము.

"ఇట్లు. మీ ఆగమనాభిలాషులు.
వసంత హైమావతి, నాగేశ్వరరావు...
మాన్యశ్రీ నందమూరి తారకరామారావు గారి శుభాభినందనలతో."

### కాటంరెడ్డి కళ్యాణం

పెద్దవారి జాతకాలను హృదయపు లాకర్‌లో ఆశేద్యంగా భద్రపరచి, తన వృత్తి తనపరిధి అతిగమించకుండా, అందరికీ హితుడుగా వివాదరహితుడుగావుండే గంభీరవర్తనుడైన ఇన్‌కంటాక్స్ న్యాయవాది శ్రీ కాటంరెడ్డి సుబ్బారెడ్డి తన తనయ స్వరూపకు 21 తేది నెల్లూరు టి.టి.డి. లో కళ్యాణం జరిపారు. వరుడు మదనపల్లి అడ్వకేటు శ్రీ పి. రామకృష్ణారెడ్డి తనయుడు అశోక్. అమ్మాయి బి. కాం. పట్టభద్రురాలు; అబ్బాయి ఎ. సి. ఎ., ఎల్ ఎల్. బి. హైదరాబాదు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఆఫీసరు.

నిల్చున్నచోటనుండి కదలకుండా సుబ్బారెడ్డిగారు ఆహూతులు ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతుండగా; రెండు కాళ్ళు ఒక్కచోటపెట్టకుండా మాసంట సోదరులు సుబ్బరామరెడ్డి, శ్రీనివాసులు రెడ్డిగారలు అందరినీ విందుకు ఆహ్వానిస్తుండినారు. వివాహంలో కొట్టవచ్చినట్లు కనపడిన విశేషం నిరాడంబరత.ఆహూతుల సంఖ్యలో, కార్ల సమ్మర్దంలోకాదు!

### బెజవాడవారి పరిణయం

నిరపకారి, పైపైపదవులకోసం ప్రాకులాట లెవర్లాటలేనిసంతృప్తరాజకీయవాది, పార్లమెంటుసభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి తమ్ముడు శ్రీ సీతారామరెడ్డి కుమార్తె ప్రసూన; హైదరాబాదు-శ్రీ బి. సుదర్శన్ చందర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ రజనీష్ చందర్‌రెడ్డి పరిణయం గత 19 తేది హైదరాబాదు సారథి స్టూడియోలో జరిగింది.

### గూడూరు వివాహం

గూడూరు 'సింహం' డాక్టర్ వి. భుజంగేంద్రరావు కుమారుడు డాక్టర్ రాజేంద్ర కుమార్; మద్రాసు అడ్వొకేటు శ్రీ ఆర్. విజయకుమార్ కుమార్తె డాక్టర్ రజని వివాహం 21 తేది మద్రాసు మెకనికోలాస్ రోడ్డులోని శ్రీ కపాలీశ్వర్ కళ్యాణ మండపంలో జరిగింది.

### అనంతరామయ్య కుమార్తె

పేరున్న అడ్వొకేటు అనాల్నే, సరళమైన కమ్యూనిస్టు అనాల్నే, వున్నమాట మొహాన అడిగే సోదు వ్యక్తిత్వం గలిగిన నిర్మొగమోటి అనాల్నే, మందిని హర్షించే సంస్కారంగల స్నేహశీలి అనాల్నే, సంతాన లక్ష్మికే కాకుండా చదువుల సరస్వతికి కూడా తన ఇంటిని ఆవాసం చేసుకున్న ధన్యుడనాల్నే ... ఆ తెల్లకోటు వల్లకోటు వేమూరిపాటి అనంతరామయ్య గారి తనయ డాక్టర్ సునీత ఎం. బి., బి. ఎస్., హైదరాబాదు - శ్రీ భాస్కరభట్ల అచ్యుత రామకృష్ణమూర్తి తనయుడు వర్ధిల్లు బి. కాం., ఎ. సి. ఎ. వివాహం 27 తేది హైదరాబాదు మెహిదీపట్నంలోని "బిసెంట్ ఫంక్షన్ ప్యాలెస్"లో గొప్పగా జరిగింది. హైకోర్టు నేటి న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, జస్టిస్ చిన్నపరెడ్డి, మంత్రి ప్రతిభా భారతి ప్రభృత పెద్దలు అసంఖ్యాకంగా హాజరయ్యారు.

ఈ సందర్భంలో శ్రీ అనంతరామయ్య 31 తేది నెల్లూరులో 'రిసెప్షన్' ఏర్పాటు చేశారు. దాని ముఖ్యులెవరా అని వెతకవలసినట్లుగా వుండింది హాజరు!

(ఇంకా చాల వున్నాయి)

## జనవాణి

(8 వ పేజీ తరువాయి)

పడం, సీట్ల మొయ్యడం, కూరగాయలు బజారు సామాన్లు తేవడంవంటి పన్లనే పూన్లుకు అప్పగించరాదు. ఇదేపని కాంగ్రెస్‌వారు చేసుంటే ఈపాటికి సిపిఎం వేదికలెక్క అరిచివుండేదికాదా?

నెల్లూరు — కె. కృష్ణారెడ్డి

### బాలాజీ నగర్ మురికి

బాలాజీనగర్ గాంధీ హాస్టలు ప్రాంతంలో రోడ్ల ప్రక్కన సరైన కాల్వలులేవు. వర్షం వస్తే రోడ్లూ ఇండ్లూ ఏకమౌతున్నాయి. కాలుపెడితే జర్రున జారిపడడమే. రోడ్ల పనికంటే ముందు కాల్వలు కట్టించండి.

నెల్లూరు - కె. ఎస్. రావు

## నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ఏపిపిలలో మొదటివాడుగా వస్తాడు.ఏమైనా ఈ సమస్య ఇంత రాద్ధాంతానికి వచ్చివుండకూడదు. జిల్లాజడ్జిగారు జోక్యం కల్గించుకొని ఈ పరిస్థితిని తొలగించడం అవసరం.

### కావలి ఆర్. డి. ఒ.

### పాపం పండింది!

కావలి ఆర్. డి. ఓ. శ్రీ బోయన వెంకటేశ్వర్లు పాపం పండింది; ఆయన్ను ఉద్యోగంనుంచి సస్పెండ్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. హైకోర్టు నుండి స్టే తెచ్చుకునేలోపలే నెల్లూరు టి. ఆర్. ఒ. శ్రీ సత్యనారాయణరావు ఛార్జి తీసుకున్నారు. మాజీ కలెక్టర్ డాక్టర్ ప్రశాంతమహాపాత్ర వెంకటేశ్వరరావు అవినీతి కార్యకలాపాలపై అప్పట్లో ఒక సుదీర్ఘనివేదిక తయారుచేసి పంపారు. దానిఫలితమే ఈ సస్పెన్షన్!

వెంకటేశ్వరరావు కావలికి వచ్చిన నాటి నుంచి వివాదాస్పదుడుగానే వున్నాడు. నిత్య పరిపాలనలో అవినీతిసంగతి అటుంచండి. ఆఫీసునే ఒక విలాసమందిరంగా మార్చివేసి రాత్రిపగలు లేదనేకుండా తన వ్యసనాలకు వాడుకొన్నాడన్న అపఖ్యాతి కూడావుంది. మర్యాదగల్గిన సంసారస్త్రీలు, ఉద్యోగినులు ఆయన కళ్ళెదుట పడడానికి భయపడేవారట. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆయనకున్న పలుకుబడి ఆయన తప్పులన్నింటినీ ఒప్పులుగా మారుస్తుండింది; ప్రశాంతమహాపాత్ర మాటుగా తగులుకోవడంతో పాపం పండిపోయింది.

జిల్లాలో ఇటువంటి అధికారులు ఇంకా చాలామందే వున్నారు. వారినికూడా కొత్త కలెక్టరు సాగనంపగల్గితే ప్రజలు సంతోషిస్తారు.

### వర్ధమాన సమాజం

కొత్త కార్యవర్గ ఎన్నిక, సర్వసభ్య సమావేశం 19 తేది జరుగుతుందని గత వారం పొరపాటునపడింది. 18 తేది జరుగుతుందని సభ్యులు గమనించ గోరుతాము.

### మరణం

గంగపట్నంవాసి, నిత్య ఖద్దరుధారి శ్రీ బేపూడు కృష్ణారెడ్డి (68) ఒకటిపోతే ఒకటిగా అనారోగ్యంతోవుండి 27 తేది కన్నుమూశాడు. ఆయనకు తొంభైఏళ్ళ వృద్ధురాలైన తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ కృష్ణారెడ్డి సౌజన్యవంతుడు, సంస్కారశీలి, మర్యాదకు మారుపేరు. కృష్ణారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తున్నాము.

### నీటిమట్టం

సోమశిల రిజర్వాయరుకు 28 టి. ఎం. సి. వరకు నీరు చేరాయి; కాని షట్టర్ల బిగించడం వగైరాపనులు పూర్తికానందున ప్రస్తుతానికి 16 టి. ఎం. సి. వరకే నిల్వ చేయడానికి వీలుంటుందట.

ఏటికికూడా బాగ నీళ్ళు వచ్చాయి. ఈ రోజు (2 తేది) సంగం ఆనకట్టమీద 2.3 అడుగులు, నెల్లూరు ఆనకట్టమీద 8.3 అడుగులు పారుతున్నాయి.

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 19.0 అ. |
| నెల్లూరు చెరువు | 14.4 అ. |

సర్వేపల్లి రిజర్వాయరు నిపేటలో వుంది.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు | పుట్టి | 2200-00 |
| ఐ. ఆర్. 20 | | 1900-00 |
| 2608 (సన్నాలు) | | 1800-00 |

## ● ఉత్తరక్రియలు ●

మా తండ్రి
**చుండి శ్రీరాములు**
గారు 27-8-88 తేదినాడు స్వర్గస్థులైనారు.
వారి దశాహస్సు 5-9-88 తేది సోమవారం నెల్లూరు రామమూర్తినగర్‌లోని మా స్వగృహమున జరుగును. కాన తెలియచేయడమైనది.

చుండి వెంకటరమణారావు,
చుండి వెంకటబలరామకృష్ణారావు,
చుండి వెంకటసుబ్రహ్మణ్యం.

నెల్లూరు
29-8-88

# శివారెడ్డి పద్యాలు

**వినాశకాలే విపరీతబుద్ధి**

ఎన్టీరామారావు యోగసాధనతో మ
రొకాయన రాష్ట్రపతిగద్దె
దక్కిన ఫించను భాగ్యమును దాటిన
గాంధీపైన, ఏమిటీ బుద్ధి!

అధికారంతో అదిరిన ఆర్భాటం
ఎన్టీరామారావు ఎక్కువైంది
ఎవరినెవరిని, వినకోరైన మాటైన
మందరో, రాష్ట్రంలో చూడు!

హింసాకాండ కదిలిన హింసపాలు అంటారు
యంత్రకాంతితో గండవిడియు
ఎవరు ఏదిచెప్పినా యత్నించేము
లేదు, బ్రతికేవాడు పోతడు!

తప్పు నీదిఅంటే తప్పక ఏ. పి. పి.
కాదు నీదనంటే రక్షకులకు
అంక్షే కత్తిపుత్తి, రంటాబులేరంట
ఏదిఐన్ని తెల్గు యింట్లు!

**మృత్యుల్పు-వర్షము**

ఎవ్వరు మృత్యుపాసమై, ఎవరో వర్షమ్ము?
"రవిఎరుంగనదో రాస్యం ప్రవిధి
కవికి తెలియునంటూ కొత్త వివరించి"
ఏమి కవితిగారు ఏలవారు!

వాన చెప్పినదారు వర్షించి పొయ్యేటి
ఏమైంది దాపు ఎవ్వరైంది,
దాపు వాన ప్రపంచ్చు సరివృద్ధిలేరందు
అంతుబట్టగాదు అతిరహస్యం!

## పినాకినీతీరం

(2 వ పేజీ కొరవ)

తవంగా చిన్నవ ఇస్తున్నాము.

"జిల్లాలోని అన్ని కళాశాలల్లో ఎన్ని కలు జరిగిపోయాయి. ఐదు కాలేజీ యూని యన్లకు ఎ. బి. వి. పి., నాలుగు యూని యన్లకు ఎస్. ఎఫ్. ఐ., టి. ఎ. పి., ఆర్. ఎస్. యు. పి. డి. ఎస్. యు. లు చేజిక్కించుకున్నాయి; స్వతంత్రులు రెండు యూనియన్లను హస్తగతం చేసుకుంటే ఎన్. ఎస్. యు. ఐ. ఒక్క కాలేజీలో కూడా గెలవలేకపోయింది.

"ఎన్. ఎస్. యు. ఐ. రాష్ట్రప్రధాన కార్యదర్శిత్వాన్ని అనుభవిస్తున్న నేతలై వీళ్ళ యువకులున్న జిల్లా నెల్లూరు. అంత పెద్దనాయకులున్న జిల్లాలో అపార్టీకి ఒక్క యూనియన్ కూడా దక్కలేదంటే సిగ్గుతో తలవంచుకోవలసిన విషయంకాదంటారా? కాలేజీ యూనియన్ ఎన్నికల పేరుతో దండిన ఇరవైవేల రూపాయలు ఏమైనట్లు? విద్యార్థిసంఘాలకు వుండవలసింది ఎక్కడ ఏపదవికి ఎన్నికలు జరుగుతుంటే దానికి ఎగబడడమే కార్యక్రమంగా కలిగిన విజయకుమార్ రెడ్డి వంటివాడు కాదు; విద్యార్థిగావుండి, విద్యార్థులమధ్య తిరుగుతూ, విద్యార్థులలో జాతీయభావాలను కల్గించే చిత్తశుద్ధికలిగిన నిజమైన విద్యార్థి ఎన్. ఎస్. యు. ఐ. కి నాయకుడు కావాలి. అప్పుడే ఆ సంఘం బలపడుతుంది."

ఇదీ ఆ లేఖ. ఈ లేఖ వ్రాసిన విద్యార్థి కాంగ్రెస్ అభిమానిగా వుండాలని, ఒక్క కాలేజీ యూనియన్లోకూడా ఎన్. ఎస్. యు. ఐ. విజయం పొందలేకపోవటం అవ మానంగా భావించి ఈ లేఖ వ్రాసివుంటా రని నా వూహ. విజయకుమార్ రెడ్డి విద్యార్థి కాకపోవచ్చు; విద్యార్థి జీవితానికి స్వస్తిచెప్పికూడా చాలాకాలమైవుండవచ్చు; విద్యార్థులలో పనిచేయనిమాట నిజమేకావచ్చు; పదవులకోసం పరుగులు తీసేదికూడా నిజమేకావచ్చు; కాని అతన్ని నలభైఏళ్ళ యువకుడనటం భావ్యంగాలేదు; వివాహవయస్కుడు అనివుంటే సరిగా వుండేది. ఆ లేఖ వ్రాసిన విద్యార్థికి విజయకుమార్ రెడ్డిమీద వ్యక్తిగతంగా వున్న దేమో నాకు తెలియదు.

విజయకుమార్ రెడ్డి శాసనసభ స్థానానికి పోటీచేసి ఓడిపోయాడు; మండల ఎన్నికలొస్తే కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి విశ్వ ప్రయత్నం చేశాడు. రేపు ఇంకదేనికైనా ఎన్నికవస్తే దానికీ అర్రులుచాస్తాడు. పదవులు పంపకంచేసే పిసిసి అధ్యక్షుడి వంటి పెద్ద నాయకులెవరైనా వచ్చినప్పుడు, ఇతరులెవ్వరూ వారిని సమీపించడానికి వీలులేకుండా, ఒక వలయంగా చుట్టుముట్టి ఆకాశం చిల్లులుపడేటట్లు గావుకేకలతో నినాదాలిప్పిస్తాడు; ఆ సమయంలో తప్ప తక్కినప్పుడు ఎన్. ఎస్. యు. ఐ. వూసే వుండదు. ఇటువంటి పెద్ద రాజకీయాలలో మునిగితేలే వ్యక్తికి విద్యార్థి సంఘం నాయకత్వం ఏమిటి? అటువంటి వ్యక్తి నాయకుడుగావుంటే కాలేజీ యూనియన్లలో కాంగ్రెస్ విద్యార్థులెట్లా ఎన్నికవుతారు? విద్యార్థులలో బలంలేని ఏ రాజకీయ పార్టీకైనా వూపిరి ఎట్లా వుంటుంది? కాంగ్రెస్‌కు విద్యార్థులలో, యువకులలో పట్టు దొరకాలంటే ఆయా సంస్థలకు వారి నాయకత్వమే కావాలి; బయటవారి నాయకత్వంతో కాంగ్రెస్ జండా క్రిందకు వుత్సుకతగల విద్యార్థులు, యువకులు సంఘటితం కావటం దుస్సాధ్యం!

NJR

### తుంగ్రో వైరస్

(4 వ పేజీ కొరవ)

పచ్చరంగును డి నారింజరంగులోకి మారతాయి. తెగులుసోకిన మొక్కలు ఆకుల కొనలనుండి పసుపురంగుగామారి దిగువకు వ్యాపిస్తాయి. తెగులు ముదిరేకొద్దీ ఆకుల మీద తుప్పుమచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన నాడు నాటితే మొక్కలు పలచబడి తక్కువపిలకలువేయడమేకాకుండా, వెన్ను కూడా చిన్నదిగావుండి తాలుగింజలు ఏర్పడే ప్రమాదముంటుంది. ఈ తెగులు పచ్చదీపపు పురుగులద్వారా మాత్రమే తప్ప, విత్తనముద్వారాగాని, మరి ఏ ఇతర కారణాలద్వారాగాని వ్యాపించేదదు. కాబట్టి దీపపు పురుగులను అరికట్టుటకు అవసరమైన సస్యరక్షణ చర్యలను తీసుకోవడ మొక్కటే మార్గం.

**జాగ్రత్తచర్యలు**

నారుమడిలో: విత్తిన పదిరోజులకు ఎకరానికి 16 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను వాడాలి. గుళికలను మడిలో ఒక అంగుళం నీరువుంచి వేయాలి. రెండు రోజులవరకు ఆ నీటిని తీయడంగాని, కొత్త నీరు పెట్టడంగాని చేయకూడదు అది కాకుంటే మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ. లేక క్లోరో పైరిఫాస్ 2.5 మి. లీ. లేక ఫార్మోథియాన్ 2.0 మి. లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయవచ్చు.

పైరుమీద: నాటిన పైరులో వైరస్ తెగులు సోకిన మొక్కలు కన్పిస్తే, దున్నాక ఒకటి రెండు పచ్చ దీపపు పురు

గులు వుంటే పైన వివరించిన క్రిమి సంహారక మందులు పిచికారీచేయాలి. లేకుంటే కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు పది కిలోల చొప్పున వాడాలి. ★

### గ్రంథసమీక్ష

(4వ పేజీ కొరవ)

"టాంక్ బండ్ అంటే మహాత్ముల
విగ్రహాల కల్పతరువు."
కానీ, "మనిషి మనుగడ ధంకాపై
లేస్ట్‌మన్‌కలర్ శామదేవత
అవతంలేదు, దాని దరువు" అని
ఒక్క చతురోక్తి విసిరాడు.
'మీ మనుమల్లారా!
పువ్వుల్లేని తోటలను, ప్రేమల్లేని
హృదయాలను,
కంటకావృతమైన బతుకులను
సమాజక్షేత్రంలో మొలిపించకండి
విత్తు వవట్లైనన్న కాలప్రతినిధులుగా
మారండి.
దిస్నీల్యాండ్‌లను నిర్మించే మీరు,
నిరక్షరాస్యుల దరిదాపుల్లో
దర్శించనీయకండి' అని
భవిష్యత్ తరం సంఘటనకు చైతన్యవంతమైన
కవి అక్షరసూత్రమై మంచి సందేశాన్ని
అందించాడు.

ఈ విధంగా ఇందలి శీర్షికలలో కొన్ని పంక్తులు కవియొక్క లోకజ్ఞతను సామాజిక దృక్పథమును వ్యక్తంచేస్తున్నాయి. కవియే అక్షరమూర్తిమై లోకాన్నిదర్శించి, తనను చైతన్యవంతం చేసిన అంశాలను, వచనకవితారీతిలో కొన్ని విప్లవంగా, కొన్ని వినోదంగా, కొన్ని విజ్ఞానంగా రచించారు. వచన కవితాప్రియులకు సరిక్రొత్త ప్రయోగం ఈ గ్రంథం. ★

## తమిళనాడు

(2వ పేజీ కొరవ)

డి. ఎం. కె. అధ్యక్షుడు కరుణానిధి సభలకు కూడా జనం విరగబడి వస్తున్నారు. ఆయన ఈ రెండునెలలలో 200 సభలలో మాట్లాడారు. దాదాపు రెండుకోట్ల రూపాయల ఎన్నికల నిధికూడా వసూలుచేశారు. కరుణానిధి చెప్తున్నది. తాముచేసిన తప్పలకు ఇంతకాలం శిక్ష అనుభవించామని, ఇకనైనా క్షమించి పరిపాలనకు అవకాశమివ్వమని బ్రతిమలాడుతున్నారు.

నిజానికి కాంగ్రెస్‌దికూడా అదేపరిస్థితి. అయితే అధ్యక్ష పరిపాలన అదృష్టవశాత్తు ఆ పార్టీకి పెద్ద అనుకూలంగా పరిణమించింది. పరిపాలకుడు సమర్థుడైతే పరిపాలన ఎంత సజావుగా సాగుతుందో చేసిచూపిస్తున్నారు శ్రీ పి. సి. అలెగ్జాండర్. అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరుగుల మీద అమలుజరిపిస్తున్నారు. ఎం జి ఆర్ అనారోగ్యాన్ని అసరాగాతీసుకుని సోమరులై పోయిన ప్రభుత్వోద్యోగులపై కెత్తం ఝుళిపిస్తున్నారు. ఎమ్జీఆర్ పేరు చెప్పకొని పైరవీలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని తమగుప్పెట్లో పెట్టుకొని ఆడించిన రాజకీయ వాదులను తరిమికొట్టారు.

ఈ మార్పుం ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలు సహజంగానే కాంగ్రెస్‌వల్ల ఆకర్షితులౌతున్నారు. దీనికితోడు తమిళ కాంగ్రెస్ నాయకులు శ్రీ మూపనార్, శ్రీ చిదంబరం ఇద్దరూ నిష్కళంకులు, నిజాయితీపరులు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇమేజ్ పెరగడానికి వీరూ కారకులే!

మొత్తంమీద తమిళనాడులో ఇన్నేళ్ళ తర్వాత కాంగ్రెస్‌పార్టీ ప్రాభవం పునరుజ్జీవనానికి అవకాశం దొరికింది. దీనిని వినియోగించుకొని, ప్రజలమెప్పు పొందడం నాయకుల ప్రతిభ, సామర్థ్యం, రాజనీతిజ్ఞతలపై ఆధారపడి వుంటుంది. ★



"పెళ్లి సంబరాలు"లో దేవి

# ఉన్నత విలువలే కాని వ్యక్తుల ఉన్నతి మాకు ప్రధానం కాదు

మద్రాసులోని ప్రముఖ సాంస్కృతిక సమితి 'కళాసాగర్'కు ఎంతో ప్రత్యేకత వుంది. ప్రతిఫలాపేక్ష రహితంగా తెలుగు సాంస్కృతిక వికాసానికి నిరాశక్తిసేవ చేస్తూందని మంచి పేరుంది. అందుకే అది నుంచి చలనచిత్ర నిర్మాతలెందరో ఎంతగానో సహకరిస్తున్నారు. ఐతే, ఇటీవల అవార్డులు స్వీకరించడానికి కొందరు కళాకారులు హాజరుకాలేదు సరికదా - తాము రాకపోవడానికి నిరాకరిస్తున్నట్లు ఏ ఇద్దరో తప్ప ఇతరులు ఏమాత్రం తెలియజేయకపోవడం ఎంతైనా గాధాకరమైన విషయం. పైపెచ్చు "ఆత్మబంధువులు" చిత్రంలో తన కు ఉత్తమ నాయికగానూ, ఉత్తమ కేరెక్టర్ ఆర్టిస్టుగా బహుమతి ప్రకటించినందుకు జయసుధ తన అయిష్టాన్ని పత్రికాముఖంగా తెలియజేసింది. ఇది అర్థరహితం అందుకే తన ప్రత్యేకతను నిలుపుకుంటూ వస్తోంది. ఎవరు ఏవిధంగా విమర్శించినా 'కళాసాగర్'కు సంఘంలో వున్న మహోన్నతమైన గౌరవం ఎప్పటికీ అలాగే వుంటుంది.

సాధారణంగా అవార్డు ఫంక్షన్లకు హాజరుకానివారి ఇళ్ళకు అవార్డులను పంపిస్తుంటారు ఇతర సమాజాలవారు. కాని, అలా రానివారికి అవార్డులు పంప

## జయసుధకు కళాసాగర్ ప్రత్యుత్తరం

హాస్యాస్పదం-అంటూ విమర్శించింది. ఇది న్యాయమా? సమంజసమా? అని ప్రశ్నించింది కూడా.

అందుకే "కళాసాగర్ విజ్ఞతని ప్రశ్నించే స్థాయికి జయసుధ ఇంకా ఎదగలేదు" అని చురకవేశారు కళాసాగర్ అధ్యక్షులు ఎం. ఎస్. రెడ్డి. "తెలుగు చలనచిత్ర సీమలో ఉన్నత విలువలను పెంపొందించాలనే ప్రధానలక్ష్యంతో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంటుందేగాని ఈ ఆశయంలో వ్యక్తులు ముఖ్యంకాదు." అన్నారు. నిజమే. ఏ ఒత్తిడులకూ లొంగని 'కళాసాగర్' కుండా 'కళాసాగర్' తన గౌరవాన్ని నిలుపుకోవడం ఎంతైనా హర్షణీయం!

## తెలుగువారు పట్టించుకోని సింగీతం

సింగీతం శ్రీనివాసరావు బాగా చదువుకున్నవాడు. సంగీత సాహిత్యాలలో విశేషమైన కృషి చేశాడు. మీదు మిక్కిలి కీ॥శే॥ కె. వి. రెడ్డి శిష్యుడుగా దర్శకత్వశాఖలో విశేషమైన అనుభవాన్ని గడించాడు. తెలుగులో "మయూరి" వంటి చిత్రాలను ప్రతిభావంతంగా డైరెక్టుచేసి ప్రశంసలు

-కొరవ 11 వ పేజీలో

# బాలకృష్ణకు బ్రేక్ డ్యాన్స్ శిక్షణ!

ఆ రోజుల్లో కీ॥శే॥ బి. ఎన్. రెడ్డిగారి లాంటి దిగ్దర్శకులు పకడ్బందీ అయిన స్క్రిప్టు తయారైతేగాని షూటింగుకు ఉపక్రమించేవారుకాదు. స్క్రిప్టు కు ప్రాధాన్యత ఇచ్చే అటువంటి నిర్మాత ఒకరున్నారని ఎస్. గోపాలరెడ్డి నిరూపించారు. ఈయన బాలకృష్ణ, విజయశాంతి జంటతో సినిమా స్కోపులో తీసే తన 10వ చిత్రానికి రసవత్తరమైన స్క్రిప్టు సిద్ధమయ్యే వరకు ఆగారు. మైసూరు, బెంగుళూరు పరిసరాలలో ఆగస్టు 7 నుంచి 18 వరకు జరిపిన షెడ్యూలులో మూడుపాటలు చిత్రీకరించారు. ఆయన ఇదివరకటి చిత్రాలన్నా ఈ చిత్రం అత్యధిక వ్యయంతో తయారవుతోంది. ఇందులో ఒక బ్రేక్ డాన్స్ పాట కోసం హీరో బాలకృష్ణ ఏడు రోజులపాటు టీచర్ ప్రాక్టీసు చేశారంటే ఈయనకు ఈ సంస్థపట్ల ఎంతటి శ్రద్ధాసక్తులున్నాయో వెల్లడవుతోంది. గొల్లపూడి మారుతీరావు, కలికేశ సుధాకర్, వై. విజయ, రాజాకృష్ణమూర్తి అనే కొత్త విలన్‌తో పాటు మరికొందరు నూతన నటీనటులనుకూడా పరిచయం చేస్తున్నారు. మాటలు: గణేష్ పాత్రో. సంగీతం: కె. వి. మహదేవన్. దర్శకత్వం: కోడి రామకృష్ణ.

## నాగార్జునతో నెల్లూరీయుని చిత్రం

"మర్షణ" తర్వాత భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ అధినేత, నెల్లూరీయుడు పి. ఎల్. నరసారెడ్డి నిర్మించే చిత్రంలో నాగార్జున హీరో. అక్టోబర్ 10 తేదీన షూటింగ్ ఆరంభమై, 40 రోజులపాటు ఊటీలో ఒకే షెడ్యూల్లో పూర్తి చేసుకుంటుంది. సంగీతం ఇళయరాజా. ఈ చిత్రానికి సుహాసిని భర్త మణిరత్నం కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం శాఖలు నిర్వహిస్తారు.

## ఎస్. గోపాల్ రెడ్డి భారీ చిత్రానికి భారీ ఏర్పాట్లు

## మరో నెల్లూరీయుని చిత్రం "రుద్రరూపం" సెప్టెంబర్ లో

మనకున్న ప్రతిభావంతులైన ఛాయాగ్రాహకులలో పి. ఎస్. ప్రకాష్ ఒకరు. ఈయన స్వస్థలం వెంకటగిరి. అనేక చిత్రాలలో తన పనితనాన్ని చూపాడు. డైరెక్టర్‌గాకూడా తన నైపుణ్యాన్ని నిరూపించే ప్రకాష్ సినీ కంబైన్స్ "రుద్రరూపం" చిత్రంలో కల్యాణ చక్రవర్తి, కల్పన, చంద్రమోహన్, గొల్లపూడి మారుతీరావు, అనూరాధ, అహల్య, సాక్షి రంగారావు, త్యాగరాజు, తాతినేని రాజేశ్వరి నటించారు. ఈ చిత్రం సెప్టెంబర్‌లో విడుదల అవుతుంది.

## అనుమానాస్పద పరిస్థితిలో మోహన్‌బాబు ఇంట్లో పనిచేసేపిల్ల దుర్మరణం

నాయుడుపేట మండలం పుదూరులో నివసించే కట్టాకుల మునెమ్మ కూతురు కనకరత్నమ్మ (వయస్సు 15) మద్రాసులో సినీనటుడు మోహన్‌బాబు ఇంట్లో

—కొరవ 11 వ పేజీలో

# సెబాష్ అన్పించిన చిరంజీవి

ఇంతవరకు ఏ నటుడూ చేయని ఒక మహత్కార్యాన్ని చిరంజీవిచేసి, అందరి మన్ననలకూ పాత్రుడయ్యాడు. లక్షలు, కోట్లు సంపాదించిన సంతోషంకన్నా అందులో అంతో ఇంతో ఇతరులకు సాయం చేస్తే జన్మసార్థకమవుతుందని ఇతరులకు చూపి, ఆదర్శవంతుడయ్యాడు. నకిలీ మందులవాడి, పత్తి పంట నష్టపోవడంతో ప్రకాశంజిల్లాలో కొందరు రైతులు ఆత్మహత్య చేసుకున్న విషయం సర్వవిదితమే. దేశానికి వెన్నెముకలాంటి రైతాంగానికి ఆపద సంభవిస్తే ఆదుకోవలసిన బాధ్యత కళాకారులమీద ఉంది. అందుకే ఆగస్టు 28వ చిరంజీవి తన 33-వ జన్మదినోత్సవ సందర్భాన ఆ జిల్లాకు చెందిన 15 పత్తి రైతుకుటుంబాలవారికి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున మొత్తం 1,50,000 రూపాయలు నగదు అందజేశాడు. గొట్టిపాటి వెంకటరత్నమ్మకు మూడు చక్రాల సైకిల్ బహూకరించాడు. నెల్లూరు వరంగల్ థియేటర్లలో తన చిత్రాన్ని చూడడానికివచ్చి, తొక్కిసలాటలో అసువులుబాసిన ఇద్దరు అభిమానుల కుటుంబాలకు చిరంజీవితోపాటు విజయబాపినీడు, కె. ఎస్. రామారావులు తలొక ఐదు వేల రూపాయల విరాళం ఇచ్చారు. అలాగే కర్నాటకలోని ఒకరికి చిరంజీవి స్వయంగా

-కొరవ 11వ పేజీలో

### ఇల్లు కావలెను

నెల్లూరు, కోటమిట్ట, వేదాయపాలెంలో రు. 75 వేలనుండి 1½ లక్ష రూపాయల విలువలో ఇల్లు కొనవలెనును. ఇల్లు అమ్మదలచినవారు డాక్యుమెంట్లు మున్సిపల్ పన్నురసీదు ఈ.ఇ.ఆఫీస్‌లో క్లియర్ టైటిల్ కలిగివుండవలెను. వడి ఇంటి వివరములు, ఇంటి నెంబరు, విస్తీర్ణం, కట్టిన (అంకణములలో) వీధిపేరు, ఇల్లు కట్టిన సంవత్సరము, అమ్మదలచిన వెల తెలుపుతూ ఈ క్రింది అడ్రసుకి 15 రోజులలోగా జాబు వ్రాయండి.

**బాక్స్ నం. 408**
**జమీన్ రైతు-నెల్లూరు.**

---

### నెల్లూరు ప్రిన్సిపాల్ సబ్‌కోర్టులో

E. P. 6 of 85

O S. 1481 of 81

సిండికేటు బ్యాంకు -డి.హో.

Vs.

1) యం. సుబ్బానాయుడు వగైరాలు -జె.డి.లు

విక్రి దాఖలాను, షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో 27-9-88 తేదీన పగలు 10 గం॥ నుండి 5 గం॥లోగా బహిరంగ వేలం వేయుదురు. కొనదలచినవారు కొనవచ్చును.

- షెడ్యూలు -

నెల్లూరు డి.డి. యిలాకా యిందుకూరుపేట స.రి.లో చేరిన రేబాల బిట్-2 జగదేవిపేటలో మాగాణి భూములు.

| స.నం. | విస్తీర్ణం | బజారు విలువ | అమీనా విలువ |
|---|---|---|---|
| 971.బి | 0.48 | 1720/- | 6450/- |
| 978.ఎ | 1.65 | 6600/- | 24750/- |
| 978.బి | 1.59 | 6360/- | 23850/- |
| 978.సి.1 | 0.13 | 520/- | 1950/- |
| 974 | 5.93 | 23720/- | 88950/- |

-పి.వి. రమణారెడ్డి
డి.హో. అడ్వొకేటు

---

### ప్రకటన

నా కక్షిదారుడు బెన్నూరు వాస్తవ్యుడు శ్రీ వృర్తి, చక్రపాణికి, మదమనూరు వాస్తవ్యుడు స్వప్రం రామకృష్ణయ్య 24.2.88 తేదీన రిజిష్టరు సెటిల్‌మెంటు ద్వారా మదమనూరు గ్రామములో స.నం. 289 స.నం. 759.1లో య 1-30 ట్లు భూమిని చెందజేసియున్నాడు. స్వప్రం రామకృష్ణయ్య 18.6.88 తేదీన రిజిష్టరు వీలునామాద్వారా చక్రపాణికి మదమనూరు గ్రామములో అసెస్మెంటు నం. 82 గల ఇంటిని ఖాళీస్థలమును చెందజేసియున్నారు సదరు వీలునామాద్వారా నా రెండవ కక్షిదారుడైయిన వృర్తి ప్రకాశరుకి స.నం. 168 స.నం. 572F లో య 0.18 ట్లు, స.నం. 185 స.నం. 572-1లో య 0.90 ట్లు కుల్లు 1.08ట్లు భూమిని, ఇంటి ఖాళీస్థలమును చెందజేసియున్నారు. వీలునామాద్వారా చెందజేసిన ఆస్తిమీద శ్రీ స్వప్రం రామకృష్ణయ్య భార్య శ్రీమతి స్వప్రం సుబ్బమ్మకు జీవిత అనుభవ హక్కు గలదు. స్వప్రం రామకృష్ణయ్య 28.6.88 తేదీన మరణించినారు. రామకృష్ణయ్య సెటిల్‌మెంటు ద్వారా, వీలునామాద్వారా నా కక్షిదారులకు చెందజేసిన ఆస్తులను సదరు రామకృష్ణయ్య భార్య సుబ్బమ్మ పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నది. ఆస్తి పరాధీనము నా కక్షిదారులను బద్ధకించదని బహిరంగముగా యావన్మందికి తెలియపరచుచున్నాము.

ఓ. అబ్బాయిరెడ్డి
అడ్వొకేటు,నెల్లూరు

---

# జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

ఉన్న వర్రవాత గ్రామంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఈ సందర్భంగా ఎస్. పి. ఒక సంఘాన్ని నియమించారు. వర్పన లక్ష్మయ్య, అనుసుమిల్లి వెంకటేశ్వర్లు సభ్యులు అందులో సభ్యులు. ఎస్. పి. గారు శాంతి దూతలు ఎవ్వరయ్యారో?

### కోవూరు స్పోర్ట్సు

కోవూరు టి. యస్. సి. జూనియర్ కళాశాల అనుబంధ హైస్కూలు విద్యార్థులు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యం. బి. వర్మ తనిఖీ సందర్భంలో 28 తేదీ నుండి 28 తేదీ వరకు స్పోర్ట్సు ప్రదర్శనలను నిర్వహించారు. స్పోర్ట్సు మాస్టర్లు శ్రీ బి. వెంకటసుబ్బయ్య, శ్రీ యం. పి. దేవిద్, శ్రీ వి. వీరరాఘవుల నాయకత్వం వహించారు.

### కాంక్రీటైన పనులకుకూడా ఎగనామం పెడుతున్నారు

గుడిని మింగేవాడొకడైతే, గుడిలో లింగాన్ని మింగేవాడింకొకడన్నట్లు పనులు కాంక్రీటు కాసినోట కాలేదని మొత్తుకుంటుంటే; కాంక్రీటైన పనులుకూడా చేపట్టకుండా అల్లాడదీదుతున్నారింకొందరు. ఇందులో తెలుగుదేశీయులదే పైచెయ్యిగా వున్నట్లుంది.

ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయితీ హరిజన, గిరిజన కాలనీలకు రెండు పాఠశాలలు మంజూరై ఏండ్లూ పూండ్లూ గడుస్తున్నా ఇంతవరకూ వాటి పని చేపట్టిన దిక్కులేరట. గిరిజన కాలనీకి కరెంటు, ఇంద్రిగనుండి ఉప్పుగాలువ వరకు మెటల్‌రోడ్డుకూడా శాంక్షనైనా వాటికి ఇంతదాకా అతీగతీలేదు. అడగబోతే మా ఇష్టంవచ్చినప్పుడు చేస్తాంపో అని ప్రజలను విసిరిపారేస్తున్నారట. గిరిజనకాలనీ పిలకాయలు పాపం చెట్లక్రింద చదువులు సాగిస్తున్నారు. స్కూలు మంజూరైకూడా ఇదేఖర్మం అని పిల్లల తల్లిదండ్రులు అడుగుతుంటే సమాధానం చెప్పేవాళ్ళెవరు? మరీ ఇంత అబంధర ఏమిటి?

### రాపూరు ఆర్టీసికి నోరొచ్చింది!

బాక్సు సరిగాకదంని ఆర్టీసికి నోరు మాత్రం పెద్దదైంది. ఇటీవల రాపూరు డిపో బస్సు పొదలకూరు నుండి కలిచేడు మీదుగా గూడూరు పోతుండగా కలిచేడులో బస్సుకాస్త ఆపమని దాదాపు 15 మంది ప్రయాణికులు బ్రతిమలాడుకున్నారట. కండక్టరు పద్దనరంతో డ్రైవరు ఆపకుండా పోనిచ్చాడట. అందుకు ప్రయాణికులేదో సణుక్కుంటుంటే ఇంతలో మరో మూడు బస్సులేపోవచ్చి ఆగాయట. వాళ్ళనపోర్టు చూడుకొని గాటోలు రాపూరు డిపో బస్సువారు బస్సాపి, దిగివెనక్కువచ్చి "మమ్మల్నెవరు తిట్టింది? మా తడాఖా చూపిస్తాం, మీ అంతుతేలుస్తాం" అని ధాంధూం అన్నారట. అంతటితో వూరుకోక ఆ పరిసర ప్రాంతంలో ఇండ్లలోవున్న ఆసవారి పిలిపించుకుని వార్నింటర్లో చెప్పండి, లేకపోతే మా యూనియన్‌వాళ్ళు మీ సంగతి చూస్తారు అని ఎగిరారట.

రాత్రి సర్వీసుల్లో రోడ్లమీద అడవారు వడిగాపులు పడివున్నా బస్సు ఆపకుండా పోనిస్తున్నారని అడగబోతే ఇదీ తంతు అని ప్రయాణికుల గోడు. ఆర్టీసి అటెండరకు అంతుపొంటుబడా?

### గూడూరులో రన్ ఫర్ హెల్త్

గూడూరు కొటేశింపల్లి, ఎస్ ఎస్ ఎస్ విద్యార్థులు రన్ ఫర్ హెల్త్ జ్యోతి కార్యక్రమాన్ని ఇటీవలం స్థానిక డి. ఎస్. ఆర్. కమ్యూనిటీహాల్లో నిర్వహించారు. మద్రాసు అపోలో హాస్పిటల్ వైద్యబృందం రోగులను ఉచితంగా పరీక్షించారు.

### నల్లబ్యాడ్జీల ప్రదర్శన

గూడూరులో గతనెల 28 తేదీ ఎస్. టి. ఓ. లు, రెవిన్యూ ఉద్యోగులు కలిసి ప్రభుత్వోద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకు రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న మొండివైఖరికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలు జరిపారు. దీనికి శ్రీ ఎస్. కె. జాషా, శ్రీ జి. విశ్వనాథరావు నాయకత్వం వహించారు.

### ఆత్మకూరు తపాలాకు మంచిబుద్ధి పుట్టింది

ఆత్మకూరు లక్ష్మణరావుపల్లెలో అంటే పోలీసుస్టేషన్, మునసిఫ్ మేజస్ట్రేటుకోర్టు, రిజిష్ట్రారు ఆఫీసు, మండల రెవిన్యూ ఆఫీసుల మధ్యగల షుమారు పంద అంకణాల స్థలంలో హెడ్ పోస్టాఫీసు నిర్మాణం జరగబోతున్నది. దిక్కూదివాణం లేకుండా పౌరుల మలమూత్ర విసర్జనాలకు అలవాలంగా పడివుండిన ఈ జాగాను తపాలాశాఖ 88 వేల 198 రూపాయలకు ఈమధ్యనే కొన్నది. స్వర్గీయ గుండాం రమణారెడ్డిగారు ఆత్మకూరు పంచాయితీ ప్రెసిడెంటుగావుండినకాలంలో ఈస్థలంలో మహబూబ్‌ఖాన్ పార్కు కట్టించినారు. తర్వాత పార్కు గిర్కు అంతరించిపోయి పబ్లిక్ పాయిఖానాగా రూపుదాల్చి వృద్ధింది.

ఈ జాగాలో పోస్టాఫీసు కట్టించాలని పన్నెండేళ్ళక్రితమే. అంటే 1976 లోనే ఒక ప్రతిపాదన చేశారు. అయితేదీన్నెవరూ మళ్ళీ పట్టించుకోలేదు. పోస్టాఫీసు మాత్రం నెలకు 1500 బాడుగతో బాడుగింటిలో నడుస్తున్నది.

ఇంతకాలానికి ఇప్పుడు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింహులుగారు 1976 నాటి ప్రపోజల్‌ను వెతికి వెలికి తీసి, దుమ్ముదులిపి, లెక్కలు గిక్కలుకట్టి, సొంతభవనంవుంటే తపాలాశాఖకు ఎంత అదాఅవుతుందో లెక్కవేసి, పైఅధికార్ల దృష్టికితెచ్చి ఈ స్థలాన్ని కొనడంజరిగింది. ఇంక బిల్డింగుపని చకచకా జరిగేటట్టుంది. తపాలా శాఖకు ఇంతకాలానికి మంచిబుద్ధి పుట్టింది.

### స్వాతంత్ర్యోత్సవాలు మరికొన్ని

కేంద్రప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ అధ్వర్యంలో దామరమడుగు హైస్కూలులో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. రేబాల, పాటూరు, పెనుబల్లి నుండికూడా విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రదానసభకు శ్రీ పాలిచర్ల వెంకురెడ్డి అధ్యక్షించారు. హెడ్‌మాస్టరు శ్రీ రమణారెడ్డి, డివిజనల్ పి. ఆర్. ఓ. శ్రీ రామమూర్తి, శ్రీ వహాద్‌ఖాన్, మండల విద్యాధికారి ప్రసంగించారు. మండలాభివృద్ధి అధికారి శ్రీ గోపాలరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు బహుమతులిచ్చారు.

పెదపుత్తేడు : వయోజన విద్యార్థులకు పరుగుపందెం నిర్వహించారు. సాయంత్రం కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగువద్ద సభలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీ వెంకురెడ్డి బహుమతిప్రదానం చేశారు; వయోజనవిద్య సూపర్‌వైజర్ శ్రీ మాల్యాద్రి స్వాగతవందనాలు చెప్పారు.

బెన్నూరు : మండలస్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి, పాల్గొన్న ఎనిమిది జట్లలో బగడ రిటైర్డు మొదటి బహుమతి, బెన్నూరు టీమ్ రెండవ బహుమతి లభించాయి. సాయంకాలం చిన్నసభకు వయోజనవిద్య డిప్యూటీ సైవైజర్ శ్రీ వై. వెంకటరెడ్డి ముఖ్య అతిథ్యం వహించి, బహుమతులిచ్చారు, సర్పంచి శ్రీ ప్రసాదరెడ్డి, అయ్యవారు శ్రీ అంకిరెడ్డి, శ్రీ మాల్యాద్రి, సీతారామరాజు యువజన సేవాసంఘం కార్యకర్త రవికుమార్ తదితరులుమాట్లాడారు.

అల్లూరు : వయోజనవిద్య నేర్చుకునే మహిళలకు మండల స్థాయిలో ముగ్గుల పోటీలు, పురుషులకు సైకిల్ రేసులు నిర్వహించారు. సాయంత్రం జూనియర్ కాలేజి ఆవరణలో జరిగిన సభలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ మస్తానారెడ్డి, స్థానిక ప్రముఖుడు శ్రీ రాఘవరెడ్డి, శ్రీ రమణప్రసాద్, వయోజనవిద్య సూపర్‌వైజర్ శ్రీ సుబ్బారావు మాట్లాడారు.

సింగంపేట : సింగంపేట స్వాతంత్ర్య దిన సభలో సర్పంచి శ్రీ చంద్రారెడ్డి, శ్రీ రామమూర్తి, శ్రీ రమణప్రసాద్ ప్రసంగించారు.

---

### సింహపురి

(4వ పేజీ తరువాయి)

మతసామరస్యతత్పరులై ఈరొట్టెలపండుగ ప్రశంసనీయమైనప్పటికీ; నెల్లూరునగరం అంత వేలాదిమంది ఒక్కసారిగా పట్టుకోలేని బుల్లిపట్టణం కావడంతో నెల్లూరు పౌరులు నరకం చవిచూచారు. వందలు, వేలుగా వచ్చిపడుతున్న జనాన్ని దర్గామిట్టకు తోలడానికి టౌన్‌బస్సులు, ఆర్. టి. సి. బస్సులు అరోజంతా కాలుగాలిన పిల్లులవలె తిరిగాయి. వారికి అది నిజంగా పండుగరోజే. పోలీసులు, ఆర్ టి ఓ లు కాదుకదా, సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎదుట నిలబడినా లెక్కచేయనంత స్పీడుతో, బస్తాలో బియ్యం కూరినట్లు జనాన్ని కుక్కి ఆఘమేఘాలమీద నరకలోకపు జాగిలాలను స్ఫురింపచేస్తూ పరుగులుదీశాయి. రాములవారి పట్టాభిషేకంరోజు అయోధ్యానగర వీధుల్లాగా నెల్లూరురోడ్లు జనంతో క్రిక్కిరిసి పోయాయి.

సాయంత్రంవరకు బాగానేవుండింది. 5 గంటలప్రాంతంలో ఆర్ టి సి బస్టాండు దగ్గర ఒకబస్సు కాడు డీకొన్నాయట. అంతే ఎక్కడిట్రాఫిక్ అక్కడ బంద్ అయిపోయింది.ఈలోగా వాన. పసిబిడ్డల్ని చంకనేసుకొని వచ్చిన స్త్రీలు, పిల్లలు, ముసలి ముతకా పడినపాట్లు వర్ణనాతీతం. గంటలు గడిచేకొద్దీ ట్రాఫిక్ సమస్య తీవ్రతరమైపోయింది. నిల్చిపోయిన బస్సులు, కార్లసందులో దూరిపోవడానికి ప్రయత్నించిన జనానికి దారిదొరకక, వెనక్కు మరలలేక ఇరుకిరుకుదారులలో ఇరుక్కొనిపోయారు. కదలడానికి వీలులేని పరిస్థితి. వడిరోడ్లోనే, అరుబయలు ప్రదేశంలోనే జనం ఊపిరాడక అల్లాడిపోయారు. బస్సుల్లో చిక్కుకున్న ప్రయాణీకులగోడు అంతింతకాదు. రాత్రి 8 గంటలవరకు నరకయాతన చవిచూడవలసి వచ్చింది.

ట్రాఫిక్ బ్లాక్ అయినతర్వాత పోలీసు చేయగలిగినదంతా చేసింది కాని, అసలా పరిస్థితి ఏర్పడకుండడానికి చేయదగినంత చేయలేదేమో నన్పించింది. ఇంత జనం వచ్చిపడతారని తెలిసినప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ వంటివి ముందుగానే ప్లాన్ చేసుకుని వుండవచ్చుగదా!

ఈసారి రొట్టెలపండుగలో ఒక చావు కూడా; బి. విశ్వనాథం అనే ప్రకాశం జిల్లా యువకుడు రొట్టెలు వదలడానికి చెరువు లోతట్టుకు వెళ్ళాడట. కాలుజారి పడిపోయి, జలసమాధి అయిపోయాడు పాపం!

### సర్వే ఉద్యోగుల సంఘం

నెల్లూరుజిల్లా సర్వే ఉద్యోగుల సంఘానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ ఎం. శ్రీధర్, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. నారాయణ, కార్యదర్శిగా శ్రీ సి. సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ సేక్ జాఫర్ మొహిద్దీన్, కోశాధికారిగా శ్రీ ఎం. రమణయ్య ఎంపికైనారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ డి. సూర్యప్రకాశరావు ఈ ఎన్నికలు నిర్వహించారు.

### దేశంకోసం సైన్సు

సైన్సుపట్ల ప్రజలలో ఆసక్తి కల్గించి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకునే చైతన్యం తీసుకొనిరావడానికి నిశ్శబ్దంగా కృషి చేస్తున్న సంస్థ-జన విజ్ఞానవేదిక. డాక్టర్ బి. విజయకుమార్‌గారు దీనికి వ్యవస్థాపక ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఈ వేదికద్వారా సైన్సు ప్రచారానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లుంది.

వేదిక తరపున 15 తేదీ టౌన్‌హాల్ రీడింగ్‌రూంలో దేశంకోసం సైన్సు అనే చిన్నసభ ఏర్పాటు చేశారు. మనదేశంలో వున్న టెక్నాలజీలను మనం ఎట్లా నిర్లక్ష్యం చేస్తున్నామో సోదాహరణంగా వివరించారు డాక్టర్ విజయకుమార్. సభకు శ్రీ డి. రామచంద్రారెడ్డి అధ్యక్షించారు. తీరగాయల తయారీకూడా విదేశీ టెక్నాలజీ దిగుమతి చేసుకుంటున్న తీరును ఆయన అపహాస్యం చేశారు. శ్రీ వై. శ్రీనివాసరావుకూడా ప్రసంగించారు.

---

### కావలి వార్తలు

(5వ పేజీ తరువాయి)

నేత్ర వైద్యశిబిరం నిర్వహించింది. విజయవాడ రైల్వే హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ ఘోష్ శిబిరాన్ని ప్రారంభించారు. 800 మంది రోగులను పరీక్షించి, 120 మందికి ఆపరేషన్లు చేశారు. గుంటూరు జనరల్ హాస్పిటల్ ప్రొఫెసర్ సి. మాధవరాయి, డాక్టర్ వి.వి.ఎల్. నరసింహారావు ఆపరేషన్లు చేశారు.

### కావలి జవహర్‌భారతీయునికి డాక్టరేట్

కావలి జవహర్‌భారతి కళాశాల హిస్టరీ లెక్చరర్ శ్రీ దేవిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి (88) "బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు- చిత్తూరు పాళెగాళ్ళ అధ్యయనము 1801-1806" అనే అంశంపై సమర్పించిన పరిశోధనా పత్రానికి శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం పి. హెచ్. డి. పట్టా ప్రదానం చేసింది.

---

## సందోహం

### కృష్ణాష్టమి

8 తేది శనివారం కృష్ణాష్టమి

### ముహూర్తములు

4 తేదీ ఆదివారం పగలు 11-16 గంటలకు వృశ్చిక లగ్నమున ఉపనయన, వివాహ, వ్యాపార ప్రారంభమునకు.

ఆ రాత్రి 9.46 గంటలకు మేష లగ్నము, 11-11 గంటలకు వృషభ లగ్నము వివాహ, గృహప్రవేశమునకు సుముహూర్త లగ్నములు.

### వర్షయోగము

పుబ్బకార్తె 8 పాదమున 6, 7, 8 తేదులలో మన ప్రాంతమునకు వర్షయోగము కలదు.

### సెప్టెంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 3 శని | అష్టమి | రా. 1-40 గం. వ. | |
| 4 ఆది | నవమి | రా. 1.03 గం. వ. | |
| 5 సోమ | దశమి | రా. 1-14 గం. వ. | |
| 6 మంగళ | ఏకాదశి | రా. 1-45 గం. వ. | |
| 7 బుధ | ద్వాదశి | రా. 2.54 గం. వ. | |
| 8 గురు | త్రయోదశి | రా. 4-29 గం. వ. | |
| 9 శుక్ర | చతుర్దశి | పూర్తిగ | |

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

# 'మూగమనసులు'కి మక్కీకి మక్కీ - జానకిరాముడు

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో తయారైన "జానకిరాముడు" చిత్రం చూస్తుంటే, పాతరోజుల్లో దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు రూపొందించిన "మూగమనసులు" చిత్రం జ్ఞప్తికొస్తూ వుంటుంది. "జానకిరాముడు" చిత్రంలోని రంగ, లక్ష్మి, సత్యవతి పాత్రలు, "మూగమనసులు" చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున పోషించిన పాత్రలను జెరాక్సు కాపీలుగా నిలుస్తాయి.

"మూగమనసులు"- చిత్రంలాగే "జానకిరాముడు"- చిత్రంగూడా రెండు జన్మల కథతో కూడుకున్నది. ఈ కథను కథ కర్త, విజయేంద్రప్రసాద్‌లు వ్రాశాడు అనటంకంటె 'మూగమనసులు' చిత్రకథను అనుసరించారని చెప్పటం సముచితంగా వుంటుంది. కథలో పీరు లేసిన మార్పులేమంటే ఈనాటి తెలుగు సినిమా పోకడను కొంత జతచేర్చడమే.

ముందుగా గతజన్మ కథ కొంత తెల్పుకో వలసివుంది. గతజన్మలో రంగ(నాగార్జున) లక్ష్మి (విజయశాంతి) గాఢంగా ప్రేమించు కుంటారు. రంగ పేదవాడు. లక్ష్మి శ్రీమంతు రాలు. ఇద్దరూగాఢంగా ప్రేమించుకుంటారు. పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఇంతలో విలన్లు ప్రవేశిస్తారు. మోహన్‌బాబు లక్ష్మిని వివాహం చేసుకోవాలంటాడు. సత్యవతి (జీవిత) రంగాను వివాహం చేసుకోవాలంటుంది. కాని విలన్ల అసూయా ద్వేషాలకు రంగా, లక్ష్మి బలైపోతారు. సత్యవతి వేరొకరిని (బ్రహ్మానందం) వివాహమాడుతుంది. వివాహమాడిన మరు నిమిషంలో సత్యవతి భర్త చనిపోవటంతో ఆమె విధవగా మిగిలిపోతుంది.

ఇక ఈ జన్మ కథలోకివస్తే, గాఢంగా ప్రేమించుకున్న రంగ, లక్ష్మి పెళ్ళి కోరిక తీరకపోవటంతో, రంగా రాంబాబుగా (నాగార్జున) ఒక భాగ్యవంతుని (సత్యనారాయణ) ఇంట పుట్టాడు. లక్ష్మి ఒక పేద ఇంట జానకి పేరున పుట్టుంది. ఇద్దరూ ప్రేమించుకుంటారు. పేదపిల్లను రాంబాబు పెళ్ళిచేసుకోవటం తండ్రికి ఇష్టంలేదు. తండ్రిని ఎదిరించి జానకిని పెళ్ళాడేందుకు

> చిత్రసమీక్ష
>
> గ్రిద్దలూరు గోపాలరావు

జానకిని తీసుకొని రాంబాబు మోటర్ సైకిల్ మీద బయలుదేరుతాడు. మోటార్ సైకిల్ ప్రమాదవశాత్తు ఒక నదిలో పడిపోతుంది. రాంబాబు, జానకిలు నీటిలో కొట్టుకపోయి ఒక కొండప్రక్కన గుహను చేరుతాడు. ఆ గుహను చూడగానే వారికి గతజన్మ జ్ఞప్తికొస్తుంది. గతజన్మలో వారి ప్రేమ కలాపాలంతా ఆ గుహలో జరిగాయని మనం వూహించుకోవాలి.

చివరన రాంబాబు, జానకి వివాహం చేసుకోవటంతో గతజన్మలో విషాదాంతంగా ముగిసిన ప్రేమకథ ఈ జన్మలో సుఖాంతమవుతుంది. అదేవిధంగా గత జన్మలో విధవరాలుగా మిగిలిపోయిన సత్యవతికి మరుజన్మ కల్పించి ఆమెకూ వివాహం జరిపించి ఆమెను సంతోషపెట్టారు.

కథ చాలా మెలికలు తిరుగుతుంది. అక్కడక్కడా కాస్త అర్థంకాని ధోరణిలో సాగుతుంది.

చిత్రంలోని సన్నివేశాలు చాలావరకు నీరసంగా వున్నాయి. గతజన్మలో లక్ష్మి పాటంపోటీ పాడుతున్నప్పుడు విలన్లు ఆమెపై బాంబులు వెయ్యటాలు వగైరా సన్నివేశాలు చప్పగావున్నాయి. విలన్ల ఇతర వ్యవహారాలుగూడా సాదాగా వున్నాయి.

ఇక పైటింగులు, డ్యూయట్ డాన్సులు లేకపోతే హీరో ప్రతిష్ఠకు భంగకరంకాబట్టి వీటిని చొప్పించారు. పాటలసంఖ్య ఎక్కువగా వుంది. పాటలు ఎక్కువ కావటంతో హీరో హీరోయిన్ల చిందులు ఎక్కువయ్యాయి. ఇవి ఎక్కువ కావటంతో విసుగూ ఎక్కువైంది.

గతజన్మలో లక్ష్మి పాటంపోటీల్లో పాట పాడుతున్నప్పుడు విలన్లు విసిరిన బాంబుల తాకిడికి లక్ష్మి గొంతు మూగపోతుంది. ఆ మూగపోయిన గొంతులో జీవం పోయ డానికి రంగా చేసిన ప్రయత్నాలు తమాషాగా వున్నాయి.

నాగార్జున, విజయశాంతి, జీవిత ముఖ్యమైన వారిపాత్రలను చక్కగాపోషించారు. పిరికితనమనటనవల్ల, మహదేవన్ సంగీతంలోని మాధుర్యంవల్ల చిత్రం చూడాలని పిస్తుంది. మోహన్‌బాబు అతిగా అనిపించాడు. సత్యనారాయణ, జగ్గయ్య, వేలు, బ్రహ్మానందం వగైరాలు వారికిచ్చిన చిన్న పాత్రల్లో బాగానటించారు.

సత్యానంద్ మాటలు కొన్నిచోట్ల బాగున్నాయి. ఆత్రేయ, వేటూరి, సీతా రామశాస్త్రి పాటలుకూడా బాగున్నాయి.

## కళాసాగర్

(9వ పేజీ తరువాయి)

అందుకున్నారు. కర్నాటక టాప్ హీరో రాజ్‌కుమార్, సుప్రసిద్ధ తమిళ హీరో కమలహాసన్ సొంత చిత్రాలను డైరెక్ట్ చేస్తున్నారు. అయినా, రామోజీరావు వంటి ఏ ఇద్దరో ముగ్గురో నిర్మాతలు తప్ప ఇతరులు ఈయన్ని పట్టించుకోవడంలేదు. అయినా సింగీతం ఏమాత్రం బాధపడే వ్యక్తికాదు. నిండుకుండ. నిగర్వి. నిస్వార్థపరుడు. నిరాడంబర జీవి. "పుష్పక విమానం" చిత్రంద్వారా యావద్భారత ఖ్యాతి నార్జించినా పొంగిపోలేదు. తెలుగువారు అవకాశాలివ్వనందుకు క్రుంగిపోనూ లేదు. అదేం విచిత్రమో ఈయనతోపాటు ఇతర నెల్లూరీయులు అమంచర్ల శేషగిరి రావు, కె. ఎస్. ఆర్. దాస్ లాంటి అనుభవజ్ఞులైన దర్శకులను కన్నడ నిర్మాతలు ఉపయోగించుకున్నంతగా తెలుగు నిర్మాతలు ఉపయోగించుకోవడంలేదు. మన నిర్మాతలలో కొందరు తమిళ డైరెక్టర్లను బుక్ చేసుకుంటున్నారు!

## చిరంజీవి

(9వ పేజీ తరువాయి)

రెండున్నరవేలు ఇచ్చారు.

అదేరోజు చిరంజీవి తన మిత్రుల కోసం నటించిన "యముడికి మొగుడు" శత దినోత్సవం మున్నెన్నడూ కనీవినీ ఎరుగనిరీతిలో మద్రాసు మెరీనా బీచ్‌లో జరిగినప్పుడు మన రాష్ట్రంలోని పలుప్రాంతాలనుంచి ఎందరోఅభిమానులు విచ్చేశారు.

బాధితులను ఆదుకున్న మనసున్న నటుడు చిరంజీవి బహుదా ప్రశంసనీయుడు.

## పనిపిల్ల దుర్మరణం

(9వ పేజీ తరువాయి)

పనిచేస్తుండేది. ఆగస్టు 21 ఆదివారం ఉదయం నాయుడుపేట మునిరత్నంనగర్ సమీపాన పుదూరు-మద్రాసు గ్రాండ్ ట్రంకురోడ్డు ప్రక్కన రత్నమ్మ మృతదేహం అనుమానాస్పద స్థితిలోపడుంది. ఆమె మెడకు తాడులాంటిది ఏదోబిగించి హతమార్చినట్లు గుర్తుగా మెడపై నల్లని పట్టీలాగా చారలు కనుపించాయి. మృతదేహం వున్నచోట కారుటైరు తిరిగినట్లు ఇసుకలో గుర్తులు వుండడంతో హంతకులెవరో ఆమెశవాన్నికారులోతెచ్చి అక్కడ పడేసివెళ్ళినట్లు అనుమానం కల్గించేరీతిలో వుంది.

గత మూడేళ్ళుగా మద్రాసులో పాచి పని చేస్తున్న రత్నమ్మ ఇంతలోనే ఎందుకు నూరేళ్ళు నిండాయో ఎవరికీ బోధపడడంలేదు. సూళ్ళూరుపేట ఇన్‌చార్జి సి. ఐ. డి. రమణరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దోషులెవరో త్వరలో నే దొరుకుతారా? మొత్తంమీద ఈకేసు ఎటుపోయి ఎటు తిరుగుతుందో!

## జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 50-00 |
| ఆరు నెలలకు | ,, 26-00 |

విడిప్రతి ఒక్కరూపాయి



In the court of the Prl. District Judge Cuddapah

OP No 337/88

Allapu Reddy Venkata Narasimha Reddy -petitioner

Vs.

Nill -Respondents

పై నెంబరులో పిటిషనరు పెన్యూలు ఆస్తికి గార్డియన్‌గా అపాయింట్ చేసుకొన వలెనని కోర్టులో పిటిషను దాఖలు చేసుకొని యున్నారు. వాయిదా 20-9-88 తేదిన వున్నది. ఎవరికైన ఆక్షేపణలు వున్న ఎడల 20-9-88న పగలు 10-30 గంటకు హాజరై కోర్టులో చెప్పుకోవచ్చును. లేనిచో ఎక్సుపార్టీగా చేసి తీర్మానించబడును.

Schedule

1) Gratuity fund due to late A. Mohan Sankar Reddy Sub.Asst. Agriculture office. Cuddapah.

| | |
|---|---|
| Amount Due | 36,000/- |
| Shares | 24,000/- |

2) Family Pension in respet of late A. Mohan Sankar Reddy sub. Asst. Agriculture Office Cuddapah

| | |
|---|---|
| Amount due | -915/- Per Month |
| Shares | 915/- |

B. Rama Reddy
Advocate for Petitioner

నెల్లూరు 4వ అ॥ ము॥ కోర్టులో

O. S. No. 351 of 1988

ఇండియన్ బ్యాంకు -వాది

ఎదిరి

వై. గిరిజాకుమారి w/o. పోలయ్య -ప్రతివాది

108/14, సంజయ్‌గాంధీ నగరు పొదలకూరు రోడ్డు, నెల్లూరు

వాదికి రావలసిన బాకీ రు. 2380-10 రాబట్టుటకు మీపై వేసిన దావా నోటీసు నిమిత్తము 16-9-88న వాయిదా కావున మీరుగాని, మీవకీలుద్వారాగాని 16-9-88 ఉదయం 10-30 గం॥కు పై కోర్టులో హాజరయి ఆక్షేపణను తెలుపుకోవలసి వదిగానున్నూ లేనిపక్షములో సదరు కేసు మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-యస్. వెంకటసుబ్బారెడ్డి
వాది వకీలు

కావలి డి॥ము॥ కోర్టులో

E. P. No. 7/86

O. S. No. 444/80

ఆంధ్రా బ్యాంకు, కావలి

Rep by Its Manager -DHs

Vs.

రావా మాల్యాద్రి వగైరాలు -JDs

ఈ క్రింది స్థిరాస్తిని పై కోర్టులో 28-9-88 తేది ఉదయం 10-30 గం॥ బహిరంగ వేలం వేయబడును. నెల్లూరు డి॥ జిల్లా, వింజమూరు సబ్ డి॥ లో చేరిన పెద్దకొండూరు గ్రామము లో 1వ జె.డి.అర్ చాలాకు స్థిరాస్తి వివరం:

సర్వే నం. 215/3 365/3, 375, 320/2, 318/3 లోని యు 9.00 పూర్తి విస్తీర్ణం

వేలం వాయిదా 26-9-88

వాతి విలువ రు. 3000/-

అపీకా విలువ రు. 18000/-

ఎస్. వి. సుబ్బారెడ్డి
అడ్వొకేటు, కావలి



## హెచ్చరిక

నెల్లూరుటవున్ ములాపేట కాపురస్తుడు తుమ్మల రామప్రసాదురెడ్డి యావన్మందికి తెలియజేయునది మేము నగా నెల్లూరు నుండి పొదలకూరు రోడ్డుకుపోవు 6వ కిలోమీటరు దగ్గరవున్న కంకర మిల్లు దగ్గర ఆనుకొనియున్న మా అనుభవములో మాకు యిళ్ళస్థలము లేఅవుట్ చేసి రోడ్లు వేసియున్నాము. ఆ లే అవుట్ లో విభాగము కోసరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టులో దావా (OS No.673/88) లో యింజక్షన్ ఆర్డరుగూడ వున్నది. యీ పరిస్థితిలో మా యింటి పేరువారు, తుమ్మల శేషురెడ్డి, తుమ్మల హరిశ్చంద్రారెడ్డి, మట్టిగ వెంకటరాజీసంయుక్త, దేవిరెడ్డి వింధ్యావళమ్మ, సాయిన వెంకట కుటుంబ నాగభూషణరావు, నిర్మల రెస్టారెంట్ యజమాని పిట్టు అయ్యపురెడ్డి, యిల్లు స్థలముల బ్రోకర్ వంకి రాఘయ్య మరికొంత మంది మా ప్లాటులు అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని మాకు తెలిసింది. అట్లు పై వారు విక్రయించిన విక్రయము చెల్లదు. మేము తీసికొనబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు మీరే బాధ్యులు అగుదురు.

తుమ్మల రామప్రసాదురెడ్డి

## స్థలం అమ్మబడును

నెల్లూరు టవున్, నిప్పో ఫ్యాక్టరీ ఎదురుగా పై ఫ్యాక్టరీ వారి దారి వుండే ప్లాటుకు దక్షిన 66½ అంకణముల ఖాళీస్థలం ఇండ్ల ప్లాటు అమ్మబడును. కొనదలచిన వారు ఫోన్‌నెం. 6221 ద్వారా గాని, క్రింది అడ్రసు వారి నుండి గాని తెలుసుకొనవచ్చును.

ఆర్, రాఘవరెడ్డి
టీచర్స్‌కాలనీ, నెల్లూరు

## •• ఉత్తరక్రియలు



మా తమ్ముడు

### చేవూరు కృష్ణారెడ్డి

గంగపట్నం

28-8-88 తేది ఆదివారం స్వర్గస్తులైనారు.
వారి కర్మక్రతువులు
7-9-88 తేది బుధవారం యల్లాయపాళెంలో
మా స్వగృహమున జరుగును. కావున
బంధుమిత్రులు తెలియగోరుతాము.

-చేవూరు సుబ్బరామిరెడ్డి
యల్లాయపాళెం.

---

భార్య : చేవూరు సరస్వతమ్మ.
కుమార్తెలు-అల్లుళ్ళు : వారణాశి పార్వతి - రమేష్‌రెడ్డి,
టి. రామాక్షి - మహేష్‌రెడ్డి.

Edited, Printed & Published by N. Dalendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001